ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 170

విజయవాడ, డిసెంబరు 22, 1975 సోమవారం

6 పేజీలు
25 పైసలు

ampro | గ్లూకోస్

తింటే దాని శక్తిని పెంచే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే వాటి నోరూరించే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విటమిన్లన్నింటికి మారుపేరే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad.

మహిళాలోకానికి శుభవార్త!

వివాహాది శుభకార్యములకు వలయు కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, అంచు పట్టుచీరలు సరికొత్త డిజైనులు లెడ్డు రకములు వచ్చియున్నవి. నేడే చూడండి!

ధర్మవరం సిల్కు హౌస్

గవర్నరుపేట, జె. టి. హోస్పిటల్ రోడ్
విజయవాడ – 2 ఫోన్ 74991.

# ఖమ్మం ప్రధాన కేంద్రంగా రాష్ట్రంలో తొలి గ్రామీణ బ్యాంకు ఏర్పాటు

## ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటన

### లెవీనాసలో ఉద్రిక్తత

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

ఖమ్మం, డిసెంబరు 21 — దేశంలో నెలకొల్పుతున్న అయిదు గ్రామీణ బ్యాంకులలో ఒక బ్యాంకును ఖమ్మం ప్రధాన కార్యాలయంగా నెలకొల్పనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు.

ఈ బ్యాంకు ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతులకు ఎంతో దోహదకారి కాగలదని, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఆయకట్టు కింద రైతులకు ఈ బ్యాంకు పెద్ద ఎత్తున సహాయం అందజేయగలదని శ్రీ వెంగళరావు చెప్పారు.

హైదరాబాద్ స్టేట్ బ్యాంకు స్వయం ఉపాధి ఏర్పాటు కింద 116 మందికి మంజూరు చేసిన ఋణాలను ముఖ్యమంత్రి నేడు పంపిణీ చేశారు.

ఈ ఋణాలను అందుకున్నవారిలో 93 మంది మహిళలు కూడా వున్నారు. వీరికి మొత్తం 2.20 లక్షల రూపాయల మేరకు ఋణాలు అందజేశారు.

ముఖ్యమంత్రి నేడిక్కడ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి కూడా ప్రారంభోత్సవం చేశారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాలేజి అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళను ప్రతిభా ప్రాతిపదికపై మాత్రమే ఇవ్వాలం కాని, అందరికీ ఇచ్చే సమస్య లేదని స్పష్టంచేశారు.

జాతీయ అధ్యాపకుల సంక్షేమ నిధి నుంచి అవార్డులు పొందిన ఇద్దరుమంది అధ్యాపకులను ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు, అధ్యాపకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

బృహత్తర విద్యా పథకాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలుజరపడానికి అధ్యాపకులకు కూడా శిక్షణగారపాలని శ్రీ వెంగళరావు ఉద్ఘాటించారు.

### లెవీ ధాన్యం వెంటనే ఇవ్వండి

రైతులకు ముఖ్యమంత్రి సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

ఖమ్మం, డిసెంబరు 21— ఇక ఏట్టి ధాన్యం లేకుండా లెవీ ధాన్యాన్ని అధికారులకు అప్పగించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రైతులను కోరారు.

ధాన్యం నేకరణ ధర పెంచే అవకాశం ఏదీ లేదనికూడా ఆయన స్పష్టం చేశారు.

తనకు ఇక్కడ పనర్పించిన పెక్కు మెమొరాండాలకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ధాన్యం నేకరణ ధర మరి ఎది రూపాయలు పెరగగలదని కొంతమంది రైతులు భావించడాన్ని ఆయన విమర్శించారు.

రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాలేజి అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళను ప్రతిభా ప్రాతిపదికపై మాత్రమే ఇవ్వాలం కాని, అందరికీ ఇచ్చే సమస్య లేదని స్పష్టంచేశారు.

జాతీయ అధ్యాపకుల సంక్షేమ నిధి నుంచి అవార్డులు పొందిన ఇద్దరుమంది అధ్యాపకులను ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు.

విద్యార్థులు, అధ్యాపకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

బృహత్తర విద్యా పథకాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలుజరపడానికి అధ్యాపకులకు కూడా శిక్షణగారపాలని శ్రీ వెంగళరావు ఉద్ఘాటించారు.



ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ నోర్బర్ట్ సెగార్డ్ న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకున్నప్పటి ఫొటో

## లీటరు 130 పైసలకు మించని ధరకు కిరసనాయిలు పంపిణీ

### రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21— కిరసనాయిలు చిల్లర అమ్మకం ధరను తగ్గించాలని, గ్రామీణ ప్రాంతాలలో, చిన్నచిన్న పట్టణ ప్రాంతాలలో పంపిణీ ఏర్పాట్లను కట్టుదిట్టంచేయాలని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ వెడి మూలమీయ రాష్ట్రప్రభుత్వాలను కోరారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శ్రీ మూలమీయ ఒక లేఖ వ్రాస్తూ కిరసనాయిలుపై అమ్మకం పన్ను, రవాణా చార్జీలు, కమీషన్లువంటి వాటిని తగ్గించడం ద్వారా వాడకందారులు లీటరుకు 130 పైసలకు మించి చెల్లించవలసిన అవసరం లేకుండా చూడవలసిందిగా కోరారు.

కిరసనాయిలను కూడా నిత్యావసర వస్తువుల డాబితాలో చేర్చి, దానిపై వ్యాపారులకు నామమాత్రమైన లాభాన్నిమాత్రమే అనుమతించే ఏర్పాటు జరగాలని శ్రీ మూలమీయ సూచించారు.

కిరసనాయిలు పంపిణీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టడానికిగల అవకాశాలను పరిశీలించవలసిందికూడా ఆయన ఈ లేఖలో రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ఇటీవల కిరసనాయిలు ధరను లీటరుకు 12 పైసలు పెంచిన అనంతరం కంపెనీలు విక్రయించే ధర లీటరుకు 117 పైసలు అయినదని, స్థానిక పన్నులు రవాణా చార్జీలువంటి వాటికి 13 పైసలు అనుమతించవచ్చునని ఆయన అన్నారు.

ఆయిల్ కంపెనీల పెట్రోలు బంకుల వద్ద నిత్యావసర వస్తువుల పంపిణీకి చేపట్టిన పథకాన్ని ఆయన ప్రస్తావించి, ఈ కేంద్రాలలో లీటరు 130 పైసల, ధరకు కిరసనాయిలు అమ్మకానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం కిరసనాయిలు ధర వివిధ రాష్ట్రాలలో లీటరు 131 పైసలనుంచి 150 పైసల వరకు ఉన్నది.

కిరసనాయిలు కొంత విషయంలో కూడా అక్రమాలు జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, ఇటువంటి అక్రమాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కూడా శ్రీ మూలమీయ రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఇటీవల కిరోసిన్ ధరను హెచ్చించడానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించి హెచ్చింపును సమర్థించారు.

### మిగులుతో క్రొత్త రైల్వే బడ్జెట్

గౌహాతి, డిసెంబరు 21— రైల్వేలు 1976 ఏ సంవత్సరానికి నిర్మించిన 21 కొత్త లైన్ల సర్వేలను రద్దుచేయాలన్న లక్ష్యాన్ని సాధించడానికి అత్యంత అనుకూలంగా వుంది.

ప్రస్తుతం అమలులోనున్న సూచనల ప్రకారం 1976–77 వ సంవత్సరానికి రైల్వేల మంత్రి ప్రయాణ చార్జీలు, రవాణా చార్జీలను పెంచకుండా మిగులు బడ్జెటును ప్రవేశపెడు అవకాశాలు కన్పిస్తున్నాయి.

ప్రయాణ చార్జీలను మొదటి అరు నెలలలో బడ్జెట్ లక్ష్యాలకంటె అదనంగా పెరిగింది.

పొదుపు ఉద్యమాన్ని చేపట్టడం, పెరిగిన సామర్థ్యాన్ని ఉత్పత్తిని సాధించడం దృష్టిలో వుంచుకొన్నట్లయితే కొత్త బడ్జెట్ రైల్వేలను ప్రభుత్వరంగం స్వీకరించినప్పటినుంచి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లలో ఉత్తమమైనదిగా పరిగణించడానికి వీలవుతుంది.

### శ్రీ డి. కె. బారువాతో శ్రీ దేవరాజ్ అర్స్ భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21— కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ విన్న ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువాను కలుసుకొని సంస్థ వ్యవహారాల గురించి చర్చించారు.

## అభివృద్ధి సాధిస్తున్న దశలో దేశరక్షణ పట్ల అప్రమత్తత

### నౌకాదళానికి చీఫ్ అడ్మిరల్ కోహ్లి ఉద్బోధ

విశాఖపట్టణం, డిసెంబరు 21— విశాఖపట్టణం అప్రమత్తులై దేశరక్షణకు సర్వదా సిద్ధంగా వుండాలని. దేశం ప్రత్యేకించి అభివృద్ధి సాధించే దశలో వుండగా ప్రత్యేకమైన బాధ్యత కలదని భారత నౌకాదళం ప్రధాన అధికారి శ్రీ ఎస్. ఎన్. కోహ్లి రక్షణ దళాలకు ముఖ్యంగా నౌకాదళానికి నేడు విజ్ఞప్తిచేశారు.

ఆయన తొలుత ఇద్దరు ఆఫీసర్లకు నౌకాసేన పతకాలు, ముగ్గురు నావికులకు విశిష్ట సేవా పతకాలను ఇక్కడి నావల్ పేరేడ్ గ్రౌండ్స్‌లో బహూకరించారు.

"దేశం పనర్నిర్మాణ సమస్యలను ఎదుర్కొంటున్న దశలో ధన వ్యయంలో పొదుపుగా వ్యవహరించవలసిన బాధ్యత వుంది. అయితే కృషిలో మాత్రం శిథిలవస్థ తగదు.

"మన విధిర్వహణలో అధికారులు ఏమి ఆదేశాలు ఇచ్చినాటటువంటివి, సేవా చింతనలో పాటించి తీరాలి." అని ఆయన నౌకాదళాన్ని ఆదేశించారు.

దేశంలో వరసగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడడం, ప్రపంచమంతా ద్రవ్యోల్బణానికి గురికావడంవల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన వత్తిడులు వచ్చినవని, ఏటుదల తో సాహసోపేతమైన చర్యలు గైకొనడం వల్లనే పరిస్థితులు కుదుటపడగల స్థితి ఏర్పడినదని చీఫ్ అడ్మిరల్ అన్నారు.

నౌకాదళం సైనికులకు గల సౌకర్యాలు, జీతాలగురించి ప్రస్తావిస్తూ, ఉన్నతాధికారులకు ఇది చాలా తొందరన కలిగిస్తున్నవని. ముఖ్యంగా వివాహితులు అవివాహితులైనవారికి గృహ వసతులు కల్పించడం సమస్యగా వున్నదని, ఇటీవలె 121 మంది ఆఫీసర్లకు, 221 మంది నెయిలరకు ఇళ్ళు ఇవ్వడం జరిగిందని, మరికొన్ని కేటాయించగలమని ప్రకటించారు.

ఇటీవల జరిగిన వేతనాల సవరణలో తగు న్యాయమే జరిగిందని కూడా శ్రీ కోహ్లి అన్నారు.

పతకాలను గెలుపొందినవారిని చీఫ్ అడ్మిరల్ కోహ్లి అభినందిస్తూ, వారివల్ల నౌకాదళం మాత్రమేగాక మొత్తం దేశమే గర్విస్తున్నదని అన్నారు.

"మీకు ఇచ్చిన పతకాలు దేశ ప్రజలు మీపట్ల చేసిన సేవలకు కృతజ్ఞతతో మీపట్ల విశ్వాసంతో లాంఛనపూర్వకంగా ఇచ్చినవి మాత్రమే"నని. ఈ పతకాలు భవిష్యత్తులో దేశ సేవకు మిగిలినవారిని ఉత్తేజపర్చడానికి దోహదం చేయగలవని ఆయన పేర్కొన్నారు.

పతకాలను బహూకరించినఅనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దూరలక్ష్యంతో వున్న యాంటి డాష్ సబ్ మెరైన్ ఎమానాలను ఇండియా సేకరించగలదని, భారత నౌకాదళం అత్యంత ఆధునికమైన పాత్రుగిని సేకరిస్తున్నట్లు. బొంబాయి హార్బరి పైలట్లు సమ్మెను విరమించడం వల్ల ఏర్పడిన బాధ్యతలు పెరిగిన దృష్ట్యా ఆధునికీకరణ అవసరమైందని కూడా స్పష్టంచేశారు.

బొంబాయి హై ఇండియా సముద్ర జలాలకు అవల, దేశ ఆర్థిక ప్రతిపత్తి కొనసాగగల మండలంలో వుంది.

సముద్ర శాసనాల విషయమై ఇటీవల జరిగిన అంతర్జాతీయ మహాసభ నిర్ణయం ప్రకారం ఆర్థిక ప్రత్యేక సముద్ర జలాల పరిమితి నిర్ణయించలేదని. అయితే. ఆర్థిక సార్వభౌమత్వం 200 మైళ్ళ వరకు కొనసాగుతుందని నిర్ణయించినట్టు కూడా కోహ్లి పేర్కొన్నారు.

వీటన్నింటి దృష్ట్యా నౌకాదళాన్ని ఆధునికంచేయవలసిన ఆవశ్యకత పెరిగిందని. ఇటీవల యుద్ధ నౌక సుంచి రాకెట్ ప్రయోగ పరీక్ష జరపగా ఫలితాలు విజయవంతమైనాయని కూడా ఆయన పేర్కొన్నారు.

## పల్లెప్రాంతాల అభివృద్ధికి బ్యాంకుల ఇతోధిక శ్రద్ధ

### ఆంధ్రబ్యాంకి ఆఫీసర్ల సభలో భాటం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 21— వ్యవసాయ రంగానికి అధికంగా ఋణాలు అందజేయడం ద్వారా, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సహించడం ద్వారా, పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాటం శ్రీరామమూర్తి నేడు బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర బ్యాంకి ఆఫీసర్ల సంఘం నాల్గవ వార్షిక సమావేశాన్ని నేటిఉదయం ఇక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో శ్రీ శ్రీరామమూర్తి ప్రారంభించారు. సమావేశానికి బ్యాంకి ఉద్యోగుల నాయకుడు శ్రీ ఎల్. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

జాతీయం చేసిన బ్యాంకులలో పాటు ప్రభుత్వ ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నందుకు శ్రీ శ్రీరామమూర్తి మొదలుగా ఆంధ్ర బ్యాంకి పాలకవర్గాన్ని అభినందించారు. చిన్నస్థాయిలో ప్రారంభమై, శాఖోపశాఖలుగా విస్తరించిన ఆంధ్ర బ్యాంకి ఇంకా ఎంతో ఉన్నతిని పొందగలదన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు.

సంపన్నులకు, ఎట్టణాలకు మాత్రమే పరిమితమైన బ్యాంకింగ్ కార్యకలాపాలను పేదలకు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

జనాభాలో 75 శాతంపందికి జీవనాధారంగా వుంది. జాతీయ ఆదాయంలో సగానికి పైగా అందజేస్తున్న వ్యవసాయ రంగాన్ని బ్యాంకులు నిర్లక్ష్యంచేస్తున్నాయని. బ్యాంకులు అందజేసే మొత్తం అడ్వాన్సులలో అరు శాతం మాత్రమే ఈ రంగానికి చెందడం ఈ సందర్భంగా గమనార్హమని మంత్రి పేర్కొన్నారు.

జాతీయం చేసిన తదుపరి ఈ రంగానికి కొంత హద్దు సంతరించినందుకు ఆయన హర్షం వ్యక్తంచేస్తూ, బ్యాంకుల అధికారులు కూడా నూతన దృక్పథాన్ని అవగాహనచేసుకొని, ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో సహకరించాలని శ్రీ శ్రీరామమూర్తి విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బ్రాంచీలు అక్కడ సేకరించిన డిపాజిట్లను ఎట్టణ ప్రాంతాలకు తరలించడం విదారకరమని ఆయన అన్నారు. బ్యాంకులు తమ నిధులలో నిర్దిష్టభాగం ఇలా హీనపర్గాలకు కేటాయించాలన్న విధానాన్ని కేంద్రం తీసుకోవాలని ఆయన సూచించారు. షెడ్యూల్డ్ కులాలసహాయ సంస్థద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు బ్యాంకినుంచి అశించినంతసహకారం రాకపోవడమేనని, వాటి విధానాలలో ఇంకా మార్పు రావాలన్న అభిప్రాయాన్ని సూచిస్తున్నదని మంత్రి అన్నారు.

## పారిస్ సభవల్ల సంపన్న, వర్ధమాన దేశాల సహకారం

### విదేశ వ్యవహారాల మంత్రి చవాన్ ఆశాభావం

బొంబాయి, డిసెంబరు 21— అర్థిక రంగంలో ప్రపంచ దేశాలమధ్య సహకారానికి సంబంధించిన సమస్యలపై చర్చకు ఇటీవల పారిస్‌లో జరిగిన పరిత సంపన్నదేశాలు, వర్ధమాన దేశాలమధ్య సహకారం పెంపుదలకు మరొక ముందడుగుగా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ అభివర్ణించారు.

ఈ సమావేశం వల్ల సత్ఫలితాలు చేకూరగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పారిస్ సమావేశం నియమించిన నాల్గు కమిషన్ అవల్లనంసన్న దేశాలు, వర్ధమాన దేశాల మధ్య అర్థిక సహకారం పెంపొందడానికి అవసరమైన చర్చలు, సంప్రతింపులకు మొట్టమొదటిసారిగా యంత్రాంగం ఏర్పడినట్టయిందని కూడా శ్రీ చవాన్ వ్యాఖ్యానించారు

### గోదావరి మండలంలో కొత్త ప్రాజెక్టులు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

బొంబాయి, డిసెంబరు 21—గోదావరి నదిపై తలపెట్టిన 44 ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం అనుమతి లభించవలసి వున్నదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ విన్న ఇక్కడ పేర్కొన్నారు.

గోదావరి నదీజలాల పంపిణీ విషయంలో వివిధ రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాత్మకమైన ఒప్పందంపట్ల ఆయన సంతృప్తిని ప్రకటించి, ముగింపు దశలో వున్న ప్రాజెక్టులకు కేంద్రం ఇతోధికంగా నిధులను సమకూర్చే ఎక్షంలో వీటిని ముగించి కొత్తవాటిని చేపట్టడానికి అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

1962 లోనే పనర్పించిన అనేక పథకాలకు ఇంకా కేంద్రం సమ్మతి లభించలేదని ఈ ప్రాజెక్టుల విషయంలో మహారాష్ట్ర శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు.

### 23న మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి ఎన్నిక

భోపాల్, డిసెంబరు 21— మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం 23వ తేదీన ఇక్కడ జరుగుతుంది.

శ్రీ పి. సి. సేథీ కేంద్రమంత్రివర్గంలో చేరిన దృష్ట్యా ఆయన స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడానికి ఈ సమావేశం జరుగనున్నట్టు పార్టీ కార్యదర్శి శ్రీ వీరేంద్ర పాటిల్ చెప్పారు.

పార్టీ నాయకుడుగా శ్రీ వి. సి. శుక్లా ఎన్నిక కాగలరని అనుకుంటున్నారు.

## ఉల్లిపాయల టోకు ధరక్రమంగా తగ్గుదల

### అధికార వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 21— ఉల్లిపాయల ఎగుమతులను నిషేధించిన ఫలితంగా కడచిన 15 రోజులనుంచి దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉల్లిపాయల టోకు ధరలు క్రమంగా పడిపోయినవని, కొంచెం వారాలలో చిల్లర ధరలు కూడా తగ్గిపోగలవని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

ఇనవరిలో కొత్త పంట వచ్చినపుడు ధరలు గణనీయంగా తగ్గిపోగలవని భావించినప్పటికీ లాంఛనప్రాయంగానే సడకు సప్లయి కొంతమేరకు విస్తరించడానికి ప్రత్యేకమైన చర్యలు ప్రభుత్వం గైకొన్నది.

రాజధాని నగరంలో ఉల్లిపాయలకు కొంత లేకుండా చేసేందుకై జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సహకార సమాఖ్య ప్రతి రోజు ట్రక్కు ఉల్లిపాయలు దిగుమతి చేసుకొంటున్నది.

కడచిన రెండు నెలలుగా ఉల్లిపాయల ధరలు పెరగడానికి కారణం బాగా పండే ప్రాంతాలలో పంట దెబ్బతినడమేనని, ఎగుమతులు కారణం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

ప్రస్తుతం ఉల్లిపాయల ఎగుమతి 1970 లో జరిగిన ఎగుమతులలో 50 శాతంకంటె తక్కువగా వుంది.

## 3 వేల ఆరోగ్య కేంద్రాలలో శిక్షణపొందిన డాక్టర్లు లేనిస్థితి

### —మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 21—రాష్ట్రంలో మొత్తం మూడువేల వైద్య చికిత్సా ఉపకేంద్రాలు, శిక్షణపొందిన డాక్టర్లులేకుండా వున్నాయని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేటి ఉదయం ఇక్కడ వెల్లడించారు. లేడీ డాక్టర్లు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళాలని ఆయన విజ్ఞప్తి చేసి, అక్కడ వారు హాయిగా నివసించడానికి సాధ్యమయిన సౌకర్యాలన్ని యేర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

లేడీ డాక్టర్ల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ కన్‌వెన్షన్‌కు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, గ్రామీణప్రాంతాలలోని ప్రజలకు కావలసిన వైద్య సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వవలసిన సమయం వచ్చిందని అన్నారు.

మంత్రి శ్రీ రాజమల్లు తన ప్రసంగం కొనసాగిస్తూ లేడీ డాక్టర్ల సమస్యలను నానుభూతితో పరిశీలిస్తామని "పూరిగా వారికి సంతృప్తికలిగేటట్టు కాకపోయినా", "మాకు సంతృప్తి కలిగేటట్టు పరిష్కరిస్తా"మని చెప్పారు.

వివాహమయిన తర్వాత గృహకార్యాలవల్ల వృత్తిచేసే అవకాశం లేనట్టి లేడీ డాక్టర్ల శక్తి కొద్ది బాధిత మానవాళికి విధిగా సేవ చేసేటట్టు చేసే చర్య అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు.

శ్రీమతి మంగాయమ్మ వెంగళరావు రాష్ట్రంలోని ప్రఖ్యాత లేడీ డాక్టర్లకు "మెమెంటోలు" బహూకరించారు.

రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి సభకు అధ్యక్షత వహించారు

### శ్రీ కె. రఘురామయ్య తిరుపతి పర్యటన రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 21— కేంద్ర ప్రభుత్వ హౌసింగ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఈనెల 22 నుంచి 25 వ తేదీ వరకు మద్రాస్, తిరుపతి, బెంగుళూరులో పర్యటన రద్దయింది.

శ్రీ రఘురామయ్య వచ్చే నెల 2, 3 తేదీలలో విజయనగరం వెళ్తారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థలపై జిల్లా కలెక్టర్ల ఆధిపత్యం తొలగింపు: మంత్రి శ్రీ లక్ష్మణదాసు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 21— పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు స్పెషల్ ఆఫీసర్లను నియమించనున్నట్టు వచ్చిన వార్తలు ఊహాగానం మాత్రమేనని ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి నిర్ణయం గైకొనలేదని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి లక్ష్మణదాస్ ప్రకటించారు.

ఆయన విన్న సాయంత్రం పెద్దేటి శ్రీదేవమ్మ మెమోరియల్ సమితి ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ, పంచాయతీ చట్టం సవరణ బిల్లుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించగలమని తెలియజేశారు.

ఈ సవరణ బిల్లును పంచాయతీరాజ్ వ్యవస్థలో తీవ్రమైన మార్పులు కోసం సంకల్పించినట్టు మంత్రి వెల్లడించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలపై జిల్లా కలెక్టర్ల ఆధిపత్యాన్ని తొలగించడానికి శాసనం సంకల్పించినట్టు శ్రీ లక్ష్మణదాసు వివరించారు.

పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక వనరులతోపాటు అధికారులు, బాధ్యతలు కూడా అప్పగించడానికి ఈ సవరణ బిల్లులో అవకాశాలు కల్పించామని మంత్రి పేర్కొన్నారు.

సభకు రాష్ట్ర చర్మ పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. రాజనరసింహ అధ్యక్షత వహించారు.

'కోప్ ఫాబ్రిక్స్'

క్రిస్టమస్ మరియు సంక్రాంతి కానుక
చేనేత వస్త్రాల నగదు అమ్మకంపై
ప్రభుత్వమువారి 20% ప్రత్యేక రిబేటు
ది. 20-12-75 నుండి ది. 31-1-76 వరకు
(సెలవు రోజులు మినహా)

మా అన్ని విక్రయశాలల్లోను ఇవ్వబడును. ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సిబ్బందికి ఇచ్చు అరువు అమ్మకములపై 20% రిబేటు ది 31-12-75 వరకు మాత్రమే ఇవ్వబడును. దగ్గరలో ఉన్న మా చేనేత వస్త్ర విక్రయశాలను దర్శించండి!

సం/– జి. సూర్యం, బిజినెస్ మేనేజరు.

ఆంధ్ర చేనేత సహకార సంఘం లి., విజయవాడ-3.



### నిర్యాణము

మా॥రా॥శ్రీ ఆరమళ్ల రామయ్య
బి.ఏ.(రిటైర్డు బి.డి.ఓ) ది 16-12-75న దివంగతులైరి. పెద్దకర్మ 25-12-75 తేదీ గురువారం గుంటూరు-నెహ్రూ నగర్, 1వ లైనులోని వారి స్వగృహమందు జరుగును. కాన బంధుమిత్రులకు తెలియపర్చడమైనది.

ఆరమళ్ళ ఇందిరాదేవి–భార్య
.. రాఘవయ్య– అన్నగారు

రాడిల్లో రాడుగా
శివాజీగణేశన్
భయంకరహంతకునిగా
శివాజీగణేశన్
మంచి అన్నయ్యగా
శివాజీగణేశన్
పారిపోయినభైదీగా
శివాజీగణేశన్
పెద్దమనుషుల్లో
పెద్దమనిషి
శివాజీగణేశన్
ఈనెల 25న వస్తున్నాడు!
త్రిలింగ్

# పశ్చిమగోదావరిలో 'సూపర్ ఎర్లీ' దాళ్వా

ప్రభుత్వం ప్రకటించిన 20 సూత్రాల పథకంలో అధికోత్పత్తి కూడా ఒక అంశమే. ఈ పథకాన్ని ఏనాటినుంచో పశ్చిమ గోదావరి జిల్లా రైతులు చేపట్టి ద్విగుణీకృతంగా నిర్వహిస్తూ యావత్ భారతదేశానికి ఆదర్శప్రాయంగానిలిచారు.

ఈ రాబోయే పంట సమయంలో పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 3.25 వేల ఎకరాలలో దాళ్వాపరిసాగును నిర్వహించడానికి జిల్లాకలెక్టరు శ్రీ జి. కుమారస్వామి రెడ్డి నిర్ణయించారు.

అందులో సుమారు లక్ష ఎకరాలలో సూపర్ ఎర్లీ దాళ్వాను కొనసాగించడానికి ప్రాజెక్టు అధికారి శ్రీ యన్.వి. రాజారావు చర్యలు గైకొనడం జరిగింది.

సాధ్యాపంట అధికవర్షాలవల్ల దెబ్బతిని రైతులు ఆర్థికంగా కోలుకోలేని స్థితిలోవున్నా, ఒక కంట తడి పెడుతూనే తడిసిన పనను రోడ్లమీద మా సూలు చేసుకుంటూనే రైతులు చురుకైన సూపర్ ఎర్లీ దాళ్వా కొనసాగింపుకు చేలను దుక్కు చేయడం చూస్తే ఆశ్చర్యం వేసింది. నిరాశలో ఆశ ద్యోతకమయింది.

నవంబరు 15వతేదిన రైతులు నారు పోయడంతో సూపర్ ఎర్లీ దాళ్వాను ప్రారంభించి డిసెంబరు 15వ తేదీ నాటికి నాట్లు వేయడం పూర్తి అయింది

సూపర్ ఎర్లీ దాళ్వా, ఎర్లీ దాళ్వా నిర్వహణ నట ఇతర జిల్లాల రైతులకు అంత మోజు కనబడదు. మామూలు దాళ్వాను కొనసాగిస్తే సరిపోతుందిలే అనే ధోరణ అధికం.

కాని ఇటీవల గుంటూరు కృష్ణాజిల్లాలకు చెందిన 160 మంది రైతులు ఈ జిల్లాకు చెందిన భీమవరం తాలూకా పెదమిరం, చినమిరం గ్రామాలను సందర్శించి అక్కడి రైతులు నిర్వహిస్తున్న సూపర్ ఎర్లీ దాళ్వా విధానం స్వయంగా తెలుసుకొనడం జరిగింది. అక్కడి అభ్యుదయ రైతులు కొనసాగించే విధానాలన్నిటిని పరిశీలించి సంతృప్తి చెందారు. తాము కూడా వెంటనే ఎర్లీ దాళ్వాను చేపట్టగలమని చెప్పి అయా జిల్లాలకు తిరిగివెళ్ళినట్లు తెలిసింది

## ఎర్లీ దాళ్వా ప్రారంభం

ఈ డిసెంబరు ఒకటవ తేదీ నుంచి 15 వ తేదీవరకు జిల్లాలో 1.90 లక్షల ఎకరాలలో ఎర్లీ దాళ్వాను, రైతులు చేపట్టడం జరిగింది. మిగతా మొత్తం 35 వేల ఎకరాలలోనూ ప్రతిచోటా నాణ్యతగా నిర్వహించే దాళ్వాను 1976 జనవరిలో రైతులు నిర్వహించనున్నారు.

## అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలు

1974-75 సంవత్సరంలో 1.35,381 హెక్టార్ల భూమిలో దాళ్వాపరి సాగును, కొనసాగింపగా అందులో 1.33.497 హెక్టార్ల భూమిలో అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను ఉపయోగించడం జరిగింది. అంటే 99 శాతం భూమిలో జయ, ఎం.టి.యు. 26-26. ఆర్. పి. 4-14. తెల్ల హంస, రత్నచంటి వరి వంగడాలను ఉపయోగించడం జరిగింది.

కాని ఈ సంవత్సరం రాబోయే పంట సమయంలో నూటికి నూరుపాళ్ళు అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను ఉపయోగించడం జరిగింది. గత సంవత్సరం ఒక నిర్ణీత పథకాన్ననుసరించి దాళ్వా పంటను కొనసాగించిన విధానాలన్నిటిని పరిశీలించి సంతృప్తి చెందినట్లు,

# శ్రీ పి.సి. సేథీ కేంద్రమంత్రిగా నియామకం

## శ్రీ బన్సీలాల్‌కు రక్షణశాఖ అప్పగింత

### ప్రణబ్ ముఖర్జీకి రెవెన్యూ, బ్యాంకింగ్, మీర్ధాకు సప్లైస్ పునరావాసం, గాడ్గిల్‌కు రక్షణ సామగ్రుల ఉత్పత్తిశాఖలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20—

కేంద్రంలో పోర్ట్‌ఫోలియోలేని మంత్రి శ్రీ బన్సీలాల్ రక్షణ మంత్రిగా నియమితులైనారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీకి కేంద్ర మంత్రివర్గంలో రసాయనాలు, ఎరువుల పరిశ్రమల శాఖ మంత్రిగా స్థానం కల్పిస్తున్నట్టు నేటి రాత్రి ప్రకటన వెలువడింది.

మూడు వారాల వ్యవధిలో కేంద్ర మంత్రివర్గంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మార్పులు చేయడంఇది రెండవపర్యాయం, కొందరు సహాయమంత్రుల శాఖలు మార్పు చేశారు.

ఆర్థిక శాఖలో సహాయ మంత్రిగా ఉన్న శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ ఆ శాఖలో కొత్తగా ఏర్పాటైన రెవెన్యూ బ్యాంకింగ్ శాఖను నిర్వహిస్తారు.

పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల శాఖను విభజించారు. పెట్రోలియం శాఖ మంత్రిగా శ్రీ కె.డి.మాలవీయ కొనసాగుతారు.

నవంబరు 30న పెట్రోలియం రసాయనిక పరిశ్రమల శాఖలో సహాయ మంత్రిగా నియమితులైన శ్రీ విఠల్ గాడ్గిల్ రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖకు బదిలీ అయినారు.

ఆ శాఖను ఇంతవరకు నిర్వహించిన శ్రీ ఆర్. ఎస్. మీర్ధా పర్సైన్, పునరావాస శాఖ చేపడతారు. లోగడ ఈ శాఖను శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నిర్వహించారు. నవంబరు 30 నాటి మంత్రివర్గ మార్పుల సందర్భంలో ఆయన రాజీనామా చేశారు.

### 25వ తేదీన కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

గతంలో మంత్రివర్గ మార్పుల సందర్భంలో నిర్ణయించిన సహాయ మంత్రులు శ్రీ వి. ఎ. సయ్యద్ మహమద్, శ్రీ గాడ్గిల్ ఈ నెల 25 వ తేదీన ఎదవీ ప్రమాణస్వీకారం చేస్తారు.

నవంబరు 30 నాటి మార్పుల తర్వాత శ్రీ స్వరణ్ సింగ్ రాజీనామా చేయడంతో రక్షణ శాఖను శ్రీమతి గాంధి తాత్కాలికంగా నిర్వహించారు. ఈ మధ్యకాలంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రమురామయ్య సప్లయిస్, పునరావాస శాఖను నిర్వహించారు.

శ్రీ సేథీ నియామకంతో కేబినెట్ మంత్రుల సంఖ్య 16కు పెరుగుతుంది. మంత్రిమండలి సభ్యుల సంఖ్య 59 నుంచి 60 కి పెరుగుతున్నది.

### శ్రీ సేథీ జీవిత విశేషాలు

నాలుగు సంవత్సరాలపాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన శ్రీ సేథీ తిరిగి కేంద్రానికి వెడుతున్నారు. శ్రీ సేథీ రాజస్థాన్‌లో జన్మించారు.

మధ్యప్రదేశ్‌లో 1972 లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నరోజుల్లో రాజకీయంగా అస్థిరంగావుండూ వచ్చినందునరాష్ట్ర నాయకత్వం చేపట్టవలసిందిగా శ్రీసేథీని కేంద్ర నాయకత్వం పురమాయించింది. అనాటి "మిని జనరల్ ఎన్నికలలో" తన రాష్ట్రంలో ఆయన కాంగ్రెసుకు ఘనవిజయం చేకూర్చారు.

ముఖ్యమంత్రిగా ఆయన ఎన్నో రాజకీయ వివాదాలను ఎదుర్కొని తన స్థానాన్ని పటిష్టం చేసుకొన్నారు.

1961 లో రాజ్యసభకు ఎన్నికైన సంవత్సరం తర్వాత ఆయన ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ ఉపమంత్రిగా నియమితులైనారు.

1967 లో గనులు, ఉక్కు పరిశ్రమ శాఖ సహాయ మంత్రిగా ఆయన హోదా పెరిగింది. 1969 లో ఆర్థికశాఖకు బదిలీ అయినారు.

1971 జనరల్ ఎన్నికల తర్వాత ఆయన పెట్రోలియం, రసాయనిక శాఖ మంత్రిగా పూర్తి బాధ్యత చేపట్టారు.

1920 అక్టోబరు 19న రాజస్థాన్‌రుల్వార్‌లో ఒక సుప్రసిద్ధ వాణిజ్యకుటుంబానికి ఆయన జన్మించారు. 1931 లో ఆ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి తరలివచ్చింది.

స్వాతంత్ర్య పోరాటకాలంలో విద్యార్థి ఉద్యమ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభమైనది. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని విద్యార్థి జీవితానికి ఆయన స్వస్తిచెప్పారు. స్వాతంత్ర్య ప్రాప్తి అనంతం విద్యాభ్యాసం కొనసాగించి బి. ఎ., లా డిగ్రీలు పొందారు.

మధ్యభారత్ ఐ ఎన్. టి. యు. సి. ఉపాధ్యక్షి ఎదవికి చేపట్టారు.

1951 లో ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా ఎన్నికయారు.



"అభ్యుదయంలో కొత్త శకం" అన్న ప్రదర్శనను న్యూఢిల్లీలో రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

# మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం

### కొత్త నాయకుని ఎన్నికకై త్వరలో జరిగే సూచన

న్యూఢిల్లి, డిసెంబరు 20— శ్రీ పి. సి. సేథీ కేంద్ర మంత్రివర్గంలో చేరటంతో మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కొత్త నాయకుని ఎన్నుకోవడం కోసం కొద్ది రోజులలోపల సమావేశం అవుతుందని భావిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్‌చరణ్ శుక్లా పార్టీ నాయకుడుగా ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయని ఇక్కడి పార్టీ ఉన్నతవర్గాలద్వారా తెలుస్తున్నది.

# ఉత్తర లెబనాన్ గవర్నర్ కాల్చివేత

బీరూట్, డిసెంబరు 20— లెబనాన్ ఉత్తరప్రాంతం గవర్నర్ షేక్ ఫాసిమ్ ఆల్-ఇమాద్‌ను, ట్రిపోలీలోని తన నివాసం నుంచి బయటికి వస్తుండగా సాయుధులైన ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపివేశారు.

ఆయన భార్య తీవ్రంగా గాయపడ్డారు.

# గుంటూరు పి. జి. సెంటర్ గ్రంథాలయానికి 1.5 లక్షలు

### ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 20 — గుంటూరు పి. జి సెంటర్ గ్రంథాలయానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ 1.5 లక్షల రూపాయలు కేటాయించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సమావేశం నేడు ఇక్కడకు సమీపంలోని నంబూరు వద్దనున్న పి. జి. సెంటర్‌లో జరిగింది. వైస్-ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావు. రిజిస్ట్రార్ శ్రీ గోపాల కృష్ణరెడ్డి. 16 మంది సిండికేట్ సభ్యులలో 12 మంది సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశం అనంతరం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రారులు సమావేశం వర్పుల వివరాలను తెలియజేశారు. పి. జి సెంటర్ భవనాల నిర్మాణంలో పురోగతి పట్ల సిండికేట్ సంతృప్తి ప్రకటించింది.

మంచినీరు, లేబొరేటరీకి నీటి సప్లయికి 2500 రూపాయలు కేటాయించారు. పి జి సెంటరు గుంటూరు గ్రంథాలయానికి 1,50,000 రూపాయలు కేటాయించారు.

అంధ్ర విద్యార్థులు తమకు యిష్టమైన చోట్ల పరీక్షలకు హాజరు కావడానికి కొత్త అవకాశం కల్పించారు. నరసాపురం శ్రీలంకా కళాశాలలో మెట్రిక్ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అనుమతిచ్చారు.

### రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర మెట్రిక్ పరీక్ష కేంద్రం

రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర మెట్రిక్ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు ఆ సమావేశంలో నిర్ణయించారు

మెట్రిక్. పి యు. సి.. ఓరియంటల్ టైటిల్ ఎంక్షలు 1976 మార్చి 15 వ తేదీ నుంచి ప్రారంభమౌతాయని. బి.ఎ; బి కామ్; బి.ఎస్ సి మూడవ సంవత్సరపు ఎగ్జిక్షలు 1976 ఎప్రిల్ 5వ తేదీ నుంచి ప్రారంభమౌతాయని కూడా వాయి తెలియజేశారు.

### డిప్లమోల పంపిణీ

వెంట్ జోసెఫ్ స్త్రీల కళాశాల. ఆంధ్ర లూథరన్ కాలేజి మాజీ విద్యార్థులకు ఒక ఉత్సవసభలో శ్రీ ఎం ఆర్. అప్పారావు డిప్లమోలను పంచి పెట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొట్టులను పునర్నిర్మాణం చేయడంద్వారా విద్యావంతులకు స్వయం ఉపాధికల్పనకు పరిష్కార మార్గం చూపించిందాని చెప్పారు. పూర్తి సౌకర్యాలు లేకపోయినప్పటికి ఉపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని శ్రీ అప్పారావు అన్నారు

విద్యార్థులకు పార్ట్ టైమ్ ఉద్యోగాలు కల్పించాలని ఆయన స్థానిక కంపెనీలకు సలహా యిచ్చారు.

తొలుత శ్రీ జి ఎల్ బెన్ని స్వాగతం చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి శారద హెచ్. రావు ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ఎంచి పెట్టారు.

రెవరెండ్ విస్టర్ అన్నా మేరియా వందన సమర్పణ చేశారు.

# "ఇండియా పేరు 'గంగ'గా మార్చాలి"

### డాక్టర్ కె.ఎల్. రావు సూచన

మద్రాసు, డిసెంబరు 20—'ఇండియా' పేరువల్ల ఇండియా అన్నపేరు వచ్చిందని, ఇప్పుడు "ఇండియ" భారతదేశానికి లేకుండా పోయినందున, ఇండియా పేరును "గంగ"గా మార్చాలని మాజీ కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టరు కె ఎల్. రావు నేడిక్కడ సూచించారు.

"దుర్భిక్షప్రాంతాలకు గంగానదినీరు" అన్న అంశంపై ఇక్కడి ఇంజనీర్ల సంస్థలో ప్రసంగిస్తూ. డాక్టర్ రావు ఈ సూచనచేశారు. పవిత్రమైన జాతీయ నదిరం ప్రకారం గంగానది జలాలను పూర్తిగా ఉపయోగించుకున్నట్లయితే, దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారంకాగలవని ఆయన అన్నారు.

# పోలీసు కాల్పులలో ఇద్దరు వ్యాగన్ లూటీదారు మృతి

### బిట్రగుంట స్టేషన్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20— బిట్రగుంట రైల్వే స్టేషన్. మ్యాలింగ్ యార్డులో రెండు వ్యాగన్లను లూటీ చేస్తూ. అక్కడి డ్యూటీలో గల ఆర్. పి ఎస్ రక్షక భటులపై మారణాయుధాలు ఉపయోగించిన సంఘటనలో పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరపగా లూటీ చేస్తున్న యిద్దరు వ్యక్తులు మరణించారు.

నేడిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అలస్యంగా అందిన సమాచారం ప్రకారంగా బుధవారంనాడు రాత్రి పదకొండు గంటలకు దాదాపు 60 మంది వ్యక్తులువ్యాగన్‌లనుదోచుకుంటూపోలీసులపై దాడిజరపగా కొందరు గాయపడ్డారు. తమ రక్షణ నిమిత్తమై రెండు రౌండు కాల్పులుజరపగా లూటీచేస్తున్న ఇద్దరు వ్యక్తులుమరణించినట్టు తెలియజేశారు.

# దేశ స్వాతంత్ర్యం, సమగ్రత రక్షణకు అప్రమత్తత

### వైమానిక బలాలకు ఎయిర్ చీఫ్ మార్షల్ ఓ. పి. మెహ్రా హెచ్చరిక

జోధ్పూర్ (అన్నాపి). డిసెంబరు 20- దేశ స్వాతంత్ర్యాన్ని, భౌగోళిక సమగ్రతను కాపాడడానికి అప్రమత్తతతో వుండవలసిందని వైమానిక దళ బలాల ప్రధానాధికారి ఓ.పి మెహ్రా నేడు తూర్పు రంగంలోని వైమానిక దళ సభ్యులను కోరారు.

ఇక్కడి ఎతకాల ప్రధానోత్సవం తరువాత వైమానిక దళ కేంద్రంలో ఐ.ఎ.ఎఫ్. ఆఫీసర్లు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మెహ్రా ఈ విషయం చెప్పారు. యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను ఈస్టరన్ ఎయిర్ కమాండ్ ప్రముఖ పాత్ర నిర్వహించిందని ఆయన అన్నారు.

దేశరక్షణ కృషిలో ఈ కమాండ్ ముఖ్యమైన కృషి కొనసాగిస్తుందని ఆయన హామీ యిచ్చారు.

తొలుత శ్రీ మెహ్రా ఇక్కడకు వచ్చినప్పుడు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ ఈస్టరన్ ఎయిర్ కమాండ్ ఎయిర్ మార్షల్ మేరీన్ బార్కర్ స్వాగతం చెప్పారు.

### పాక్ వైమానిక దళానికి భుట్టో హెచ్చరిక

న్యూఢిల్లి, డిసెంబరు 20— ఎల్లప్పుడూ అప్రమత్తతతో వుండవలసిందని పాకిస్తాన్ వైమానికదళాన్ని ప్రధాని జె. ఎ. భుట్టో నేడుకోరారు.

రిసాల్‌పూర్‌వద్ద పి. ఎ. ఎఫ్. కాలేజి గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా పంపిన సందేశంలో ప్రధాని ఈ విషయం చెప్పారు. దేశరక్షణ తమ ప్రతిమి కర్తవ్యమని, దేశ సమగ్రతను కాపాడాలని ఆయన చెప్పారు.

# రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలకు విమానాల షటిల్ సర్వీస్

### ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20— రాష్ట్రంలోని కొన్ని జిల్లా కేంద్రాలను కలుపుతూ విమానాల షటిల్ సర్వీస్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించవలసిందిగా ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు సూచించారు.

రాష్ట్రంలో అటువంటి సౌకర్యం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఎట్టి సహాయమైనా చేయగలదని ఆయన అన్నారు

ఇండియన్ ఎయిర్ లైన్స్ బుకింగ్ ఆఫీసును ప్రారంభోత్సవం జరుపుతూ విజయవాడకు విమాన సర్వీసు పునరుద్ధరించవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

విజయవాడకు విమాన సర్వీసు నష్టపడడంవల్ల నెలకు రెండులక్షల రూపాయల నష్టం భరించవలసి వచ్చిందని. అందుచేత అలాంటి సర్వీసులను రద్దుచేయడం జరిగిందని ఇండియన్ ఎయిర్ లైన్స్ ఛైర్మన్ శ్రీ పి సి లాల్ తమ ప్రసంగంలో వివరించారు.

### శ్రీ వేణుగోపాల్ మృతి

విజయవాడ, డిసెంబరు 20—హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ చార్టర్డు అకౌంటెంట్ శ్రీ పి. వేణుగోపాల్ గత రాత్రి గుండెపోటు వచ్చి హైదరాబాద్‌లో చనిపోయారు. అయన వయస్సు 43 సంవత్సరాలు.

ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

హైదరాబాద్‌లోని పెనర్సీ వేణుగోపాల్ అండ్ వెనాయ చార్టర్డు అకౌంటెంట్స్‌లో సీనియర్ భాగస్వామి. చార్టర్డు అకౌంటెంట్స్ జాతీయమండలి సభ్యులు. ప్రత్యక్ష పన్నుల ప్రాంతీయ సలహా సంఘం సభ్యులు. చార్టర్డు అకౌంటెంట్స్ సంస్థ విజయవాడ శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు.

### విజయవాడ శాఖ సంతాపం

చార్టర్డు అకౌంటెంట్స్ సంస్థ విజయవాడ శాఖ మేనేజింగ్ కమిటీ నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపి శ్రీ వేణుగోపాల్ మృతిపట్ల సంతాపం తెలియజేశారు.

ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# నిత్యావసర వస్తువుల సరఫరా మెరుగుదల

### ధరలు క్రమేణాతగ్గుతున్నట్టు అధికార ప్రకటన

న్యూఢిల్లి, డిసెంబరు 20 — నిత్యజీవితావసర వస్తువుల, తదితర పదార్థాల సరఫరాల పరిస్థితి మెరుగుపడినదని. ధరలు క్రమేణా తగ్గుతున్నాయని సివిల్ సప్లయిస్ శాఖ జరిపిన సర్వేలో వెల్లడైనది.

చలికాలంలో ఇంధనావసరాల దృష్ట్యా కిరోసిన్ కోటాలను కేంద్ర ప్రభుత్వం హెచ్చించినదని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

నవంబర్ నెలకు కిరోసిన్ కేటాయింపు 2 లక్షల 80 వేల టన్నులు కాగా డిసెంబరుకు 2 లక్షల 96 వేల టన్నులకు పెంచారు.

బొరు ధరల సూచిలో తగ్గుదల అక్టోబరులో 0.5 శాతం కాగా నవంబరులో అది 1.8 శాతం

అలాగే వార్షికాధిక్యతలు. పిసి యోగాదుల ధరల సూచీ అక్టోబరు నాటికి 324కు తగ్గింది.

# రామచంద్రపురం కోపరేటివ్ బ్యాంకి

### పాలకవర్గం నియామకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 21- తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం లో అర్బన్ సెంట్రల్ బ్యాంకి పాలకవర్గానికి శ్రీ టిక్కిన వెంకటరత్నం కుమారుడు శ్రీ టి. వి. రాయుణం ఛైయిర్మన్‌గా కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ సూచన కమిటీని నియమించారు.

శ్రీ పెనుమర్తి పాపారావు వైస్-ఛైర్మన్; ఎం. ఎల్. ఎ. శ్రీ డి సూర్యనారాయణరెడ్డి, ఎం. ఎల్. ఎ శ్రీమతి గాదం కమలాదేవి. సర్వశ్రీ పిన్నాటి సూర్యనారాయణ ముసలకర్లి వెంకటరావు,ఎండంగిఅప్పారావు,సిద్ధాం వీరాజు సభ్యులు.

# రాజమండ్రి, కాకినాడలలో తిరిగి పాలకేంద్రాల ఏర్పాటు

### డైరీ కార్పొరేషన్ సిబ్బంది సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 21—ఆంధ్రోద్యమం రోజులలో రాజమండ్రి, కాకినాడ పట్టణాలలో పాల కేంద్రాలను తగులబెట్టి నప్పటి నుంచి నేటి వరకు వాటిని తిరిగి ఏర్పాటు చేయనందున అక్కడ పనిచేస్తున్న సేల్స్ అసిస్టెంట్లురు తగిన రక్షణ లేకపోవడమేకాక, చాలా పనిరీతిమైన నష్టాలకు గురవుతున్న దృష్ట్యా రాజమండ్రి. కాకినాడలో తిరిగి పింటనే పాల కేంద్రాలను ఏర్పాటుచేయవలెనని రాజమండ్రి డైరీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరుతూ మొన్న ఇక్కడి జరిగిన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి డైరీ కార్పొరేషన్ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ కార్యవర్గం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినది.

యూనియన్ ప్రెసిడెంటు శ్రీ ఎస్. వి. చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలకేంద్రాలలో సేల్స్ అసిస్టెంట్లకు దీపాలను సరఫరా చేయాలని, మేనేజరును కోరుతూ కూడా తీర్మానించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, ఎం.ఎల్. ఎ. శ్రీ రేమెళ్ల తిరుపతిరావు ఆకస్మిక మృతికి చాటు తమ సంతాపాన్ని తెలిపారు.

శ్రీయుతులు టి. రామచంద్రరావు ఇ. కోటేశ్వరరావు, వి. వి. రాఘవయ్య, కె. చంద్రారెడ్డి కె అప్పాయి సమావేశంలో ప్రసంగించారు.

### పరంతి సభ

రాజమండ్రి, డిసెంబరు 21—స్థానిక

# జనవరి 3వ తేదీన ప్రధానికి విశాఖలో ఘనస్వాగతం

### రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనవరి మూడవ తేదీన విశాఖపట్నం వచ్చినప్పుడు ఘనమైన స్వాగతం చెప్పవలసిందని, ఆరోజు నాయుంత్రం జరిగే బహిరంగ సభకు జయప్రదం చేయవలసిందని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాదనేని వెంకటనారాయణ రాష్ట్రంలోని ప్రజలకు, కాంగ్రెసువాదులకు, ప్రత్యేకించి విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### నైవేలీలో సమ్మెలపై ఆరు నెలలపాటు నిషేధం

మద్రాసు, డిసెంబరు 20 — నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్‌లో ఆరునెలల పాటు సమ్మెలను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

ప్రజలకు అత్యవసరమైన సప్లయిలను సర్వీసులను నిర్వహించవలసిన అవసరం దృష్ట్యా దేశరక్షణ క్రింద ఈ నిషేధం ఉత్తర్వులను జారీచేయడం జరిగింది.

# సాంస్కృతిక వ్యవహారాలకు ప్రత్యేక డైరెక్టరేట్

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20 — సాంస్కృతిక వ్యవహారాల నిర్వహణకు ప్రత్యేక డైరెక్టరేట్ నెలకొల్పడం సముచితంగా వుండగలదని రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలు, విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేటిసాయంత్రం ఇక్కడ సూచించారు.

ప్రఖ్యాత రంగస్థల నటులు శ్రీ మన్నుకి ఆంజనేయరాజును ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల మహాసభ సంస్థలో సన్మానిస్తూ, సాంస్కృతిక విషయాలను యిప్పుడు ప్రత్యేక అధికారి మాత్రమే వున్నారని అన్నారు.

తెలుగు సంస్కృతి పరిపాలికి కళాకారులు కృషి చేయాలని, త్యాగరాజు, క్షేత్రయ్య, అన్నమాచార్య వంటివారి తెలుగు దేశానికి కీర్తి ప్రతిష్ఠలు సమకూర్చి పెట్టారని అన్నారు

తెలుగువారు అన్ని రంగాలు పున్నవారని. అయితే, విశ్వ, ఆ దేశాలను తెలుగువారు జయించినట్లయితే మొత్తం ప్రపంచంలోనే మనం అగ్రగణ్యులం కాగలమని అన్నారు.

శ్రీ ఆంజనేయరాజును స్వర్ణకంకణం ఇచ్చి, దుశ్శాలువతో మంత్రి సన్మానించారు. ఈ సభకు సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ గోపాలస్వామి అధ్యక్షత వహించారు

### కమిశేశ్వరపురంలో లైబ్రరి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 21— ఇటీవల పశ్చిమగోదావరిజిల్లా కమిశేశ్వరపురంలో తూర్పుగోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం సందర్భంగా నూతనంగా ఏర్పాటు అవుతున్నదని పేర్కొన్నారు. జిల్లా చైర్మన్ శ్రీ. ఎస్ వి పి.వి కె సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కె వి.కొండలరావు లోగడ పుస్తకాలు అదనంగా 315 పుస్తకాలను జనవరి 1వ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎస్. వి. పి. వి కె. సత్యనారాయణ రావు ముఖ్యమంత్రి జలగం వెంగళరావు దీక్షాన్ని పంచాయతీ రాజ్యాలయంలో ఆవిష్కరించారు.

మేకా సత్యనారాయణ చందన సమక్షంలో సభ ముగిసినది.

### శ్రీ నిరంజన్ మజుందార్ మృతి

కలకత్తా, డిసెంబరు 21— ప్రముఖ పత్రికా రచయిత, పత్రికారిస్టు శ్రీ నిరంజన్ మజుందార్ నిన్న ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు సుమారు సంవత్సరాలు.

# జిల్లా కేంద్రాలలో సంగీత నాటక అకాడమీ శాఖలు

### రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20—రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక చైతన్యం రేపుకొనిరావడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను సంగీత నాటక అకాడెమీ శాఖను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని, దానికి అవసరమైన విధానం సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని రాష్ట్ర ఆర్థిక సమాచార శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

నేటి ఉదయం ఇక్కడ రాష్ట్ర రంగస్థల కళాకారుల సంఘ మహాసభలను మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయం తెలియచేశారు.

పటిక సంగీత నాటక అకాడెమి అధ్యక్షుడు శ్రీ కె.వి. గోపాలస్వామి అధ్యక్షత వహించారు.

సభలో మంత్రి శ్రీ రంగారెడ్డి ఇంకా మాట్లాడుతూ జిల్లాలలో అకాడెమి శాఖల ఏర్పాటుకు నిర్మాణాత్మకమైన ప్రణాళికలు ఎధికారులు రూపొందించుకోవాలని సూచించారు. నాలుగు కొత్త జిల్లాలతో రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో నాటకరంగాలు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టి దానిని రంగేళ్ళలో పూర్తిచేయాలన్న ఉద్దేశంలో ప్రభుత్వం వున్నదన్నారు.

ఈ నాటక కళాశాలల నిర్మాణం ఎలా సాగేది ఆయన వివరించారు. రాష్ట్రంలో నాటక కళ అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి మంత్రి వివరించారు.

ప్రత్యేక కళాకారులు నేపథ్యం రాజధాని నగరానికి తమ కార్యకలాపాలను పరిమితం చేయకుండా జిల్లా కేంద్రాలకు కూడా వాటిని విస్తరించడం అవసరం అని మంత్రి రంగారెడ్డి పేర్కొన్నారు. అవసరమయ్యే సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా సమకూర్చుతామని హామీ యిచ్చారు. నాటక ప్రదర్శనం విషయంలో కళాకారులు జాగ్రత్తగా పరిశీలించి అనుసరించవలసిన పద్ధతుల గురించి ఆయన కొన్నిసూచనలు చేశారు.

తొలుత ఈసభకు రమురామయ్య సాగరాన్ని నామకరణం చేసిన ఈ సరస్సుకి విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రమురామయ్య, శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీ వి. గోవిందరావు. బద్దారి రాఘవ, డాక్టరు రాజారావు, శ్రీ స్థానం నరసింహారావు చిత్రపటాలను మంత్రి ఆవిష్కరించారు.

సభాధ్యక్షులు శ్రీ గోపాలస్వామి మాట్లాడుతూ తెలుగు దేశంలోని రంగస్థల కళాకారులు చేసిన సేవలను ప్రస్తావించి,వారి సేవానిరతిని ప్రస్తుతించారు.

ప్రముఖ సినీ నటి శ్రీమతి జమున రమణరావు, సుప్రసిద్ధ నాటక ప్రయోక శ్రీ గోవిందరాజులు, వెండితెర సంభాషణకుడు శ్రీ వి. వి. వి. శాస్త్రి. శ్రీ పి వి యోగి చంద్రశేఖరరావు. శ్రీ కె. వి. సుబ్బారావు మాట్లాడారు.

ధాతీయ రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన ఈ సభలో సంగీత నాటక అకాడెమి సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కృష్ణరాజు మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పట్టుశాలువాలతో సత్కరించి సన్మానించారు. సినీనటుడు శ్రీ పేకేటి శివరాం సన్మానపత్రం చదివారు. సన్మానితులు శ్రీ వి. కృష్ణరాజు తమకు జరిపిన గౌరవానికి ఉచిత రీతిని సమాధానం చెప్పారు.




నా వివాహమై 14 సంవత్సరాలు అయినవి. కాని, సంతానం కలగలేదు. నేను, పెద్ద పెద్ద ఆసుపత్రులలో ఢిల్లీ-బొంబాయ్-లండ్రాలలో చికిత్స పొంది చాలా డబ్బు ఖర్చుపెట్టినాను. కాని ఫలితము దక్కలేదు. ఒక దినము నా స్నేహితుడొకడు, డాక్టరు కె. ఎస్. సైని, ఎం.ఎ.ఎం.ఎస్. (పంజాబ్) లేడీ డాక్టరు చంపాసైని, ఎం.ఎ.ఎం.ఎస్. (పంజాబ్) వారి సంతాన ఆసుపత్రి-20-వి. ప్రహాద్ మార్కెటు, కరోల్‌బాగ్-ఢిల్లీకి వెళ్ళి, వారిద్దర్ల చికిత్సపొందమని సలహా యిచ్చారు. అంతట నేను, నా భార్య సహితం, వారిద్దరు వెళ్ళి చికిత్స పొందినాము. వారి చికిత్సవల్ల 6 మాసములలో మాకు ఆశ్చర్యకరము కలిగినది. 4-8-74 వ తేదీని ఒక ప్రకాశమానమైన పుత్రుడు మాకు జన్మించెను. అప్పుడు మా గృహము స్వర్గమయమైనది. సదరు డాక్టరుగారు యజ్ఞమైన శాస్త్రీయ (సైంటిఫిక్) పద్ధతిన చికిత్స జరుపుచున్నారు. సంతాన విహీనులైన దంపతులు, సదరు డాక్టరు కె. ఎస్. సైని, లేడీడాక్టరు చంపాసైని గార్ల చిరునామాకు వ్రాయగలరు. వారి గత 25 సంవత్సరముల అనుభవమువల్ల కలిగే లాభమును పొందగలరని. నేను సలహా ఇస్తున్నాను. అట్టివారు సదరు డాక్టరుల చికిత్సవల్ల తప్పకుండా ఫలితమును పొందగలరని నొక్కి చెప్పుచున్నాను. ఈ సర్టిఫికెటులో నాకు కలిగిన చంద్రబింబము లాంటి కుమారునితో నా భార్య తీయించుకున్న ఫొటో యివ్వబడినది.

నా చిరునామా

ఓంప్

# 'వ్యవసాయ కార్మికుల సంక్షేమ చర్యల అమలుకు చొరవ'

## అధికారులకు మంత్రి శ్రీ అంజయ్య సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 21— వ్యవసాయ కార్మికుల సమావేశం మొన్న రణస్థలంలో జరిగింది. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు. కార్మిక పునరావాస శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య సమావేశంలో ఉపన్యసిస్తూ, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు, వెట్టిచాకిరి నిషేధం రద్దు, గ్రామీణ ఋణాల రద్దు తదితర సంక్షేమ చర్యల విషయంలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వ్యవసాయ కూలీలు, రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం జరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ లక్ష్మణదాసు ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని మూడు మండలాలుగా విభజించి, కనీస వేతనాలు నిర్ణయించిన తర్వాత వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడం జరిగిందని చెప్పారు.

ఈ చట్టాన్ని అమలుపరచడానికి పి. డి.ఒలు, గ్రామాభివృద్ధి అధికారులకు అధికారాలు ఇచ్చినట్టు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తైసుకొనగలమని ఆయన హెచ్చరించారు.

పి. సి. సి. కార్యదర్శి శ్రీ టి. వెంకట్రామయ్య మాట్లాడుతూ, ఉత్పత్తి పెరగాలని, అదే సమయంలో సాంఘిక న్యాయంతో సంపదల సమానంగా జరగాలని ఉద్ఘాటించారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పి. రాజశేఖరం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిహెచ్. శ్యామలరావు, కార్మిక నాయకుడు శ్రీ పల్లికొండసత్యనారాయణ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

తొలుత రణస్థలం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ గొర్లె సూర్యనారాయణ నాయుడు స్వాగతం చెబుతూ, వ్యవసాయ కార్మికులకు ఏడాదిలో 150 రోజులే పని వుంటుందని, కనుక వారికి వ్యక్తిగత హామీపై ఋణాలు ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరారు.

సమావేశంలో లేబర్ కమిషనర్ శ్రీ బి.ఎన్. వ్యాఘ్రే సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ దిల్ ముకుందరన్, కలెక్టరు ఇన్‌చార్జి శ్రీ రామచంద్రపాణి ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

బి. డి. ఒ. శ్రీమతి శశికుంతలాదేవి వందన సమర్పణ చేశారు.

తాడెపల్లిగూడెంలో శ్రీ డి. ఆర్. గోయెంకా మహిళా కళాశాలకు గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావునుకూడా ఫొటోలో చూడవచ్చు.

## రాయలసీమ వేరుశనగ రైతులకు ఆహార సంస్థ సహాయం

### కేంద్రానికి వ్రాయగలమని రెవిన్యూ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబరు 21—రాయలసీమ జిల్లాలలో ఇంతవరకు అరులక్షల యూనైటెడ్ ఎకరాల బంజరుభూముల సంపత్తి జరిగింది. ఇంకా రెండులక్షల ఎకరాలకు పైగా బంజర్లు సంపత్తిజరగవలసివున్నదని రెవిన్యూశాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మొన్న ఇక్కడ రాయలసీమ ప్రాంత జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత వార్తాప్రతినిధులవారికి చెప్పారు.

భూమిశిస్తును సకాలంలో వసూలు చేయవలసిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు. బంజరు భూములు లభించినవారు, వాటిని వాస్తవంగా స్వాధీనం చేసుకొనడానికి అవసరమయిన సర్వే వంటి ఏర్పాటులు సమావేశంలో కలెక్టర్లు చర్చించారు.

భూములు లభించినవారు వాటిలో పండలు అధికంగా పండించడానికి అవసరమయిన అప్పులవంటి ప్రోత్సాహాలను ఇవ్వవలసిందిగా కలెక్టర్లను మంత్రి కోరారు.

భూమి సంస్కరణలు ఇంతవరకు ఎలా అమలుజరిగినది సమావేశం చర్చించిందని, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ఇవి బాగా అమలు జరిగాయని, అనంతపురం, నెల్లూరు జిల్లాలలో కూడా తమని త్వరగా జరుగుతుందని లక్ష్యాన్నామని రెవిన్యూశాఖమంత్రి చెప్పారు.

రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ దర విపరీతంగా పడిపోయింది. కాబట్టి దానిని ఆహార సంస్థ కొనే ఏర్పాటు చేయాలని కడప జిల్లాకలెక్టరు సూచించారు. అది ఆలోచించదగిన సూచనని అని ఆ విషయమై కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తానని మంత్రి హామీఇచ్చారు.

వేరుశనగ ఈ ప్రాంతంలో ఒక క్వింటాల్ 160 రూపాయలు అమ్ముతున్నది. ఈ దర అయితే రైతులకు చాలా నష్టం వస్తుంది. కాబట్టి ఒక క్వింటాల్ దర 200 రూపాయలుగా నిర్ణయించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థించవలసినదని కోరారు.

## భద్రాచలంలో పాత వెండి నాణెముల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, డిసెంబరు 21 — భద్రాచలం తాలూకా వరరామచంద్రపురం గ్రామానికి చెందిన కరం ముత్తయ్య అను ఒక గిరిజనుని వద్దనుంచి 100 సంవత్సరాలనాటి 147 వెండిరూపాయనాణెములను, 39 హాఫ్ రూపాయి నాణెములు, 96 అర్ధరూపాయి నాణెములు, 82 పావలా నాణెములను, 168 దాగి చిల్లర నాణెములను గత గురువారంనాడు ఇక్కడి పశ్చరచుకున్నారు.

ఆ నాణెములను భద్రాచలంలోని ఒక మధ్యం దుకాణంలో మార్చడానికి అతను ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు అతని నుంచి వాటిని విడిచిపెట్టి వుండగా కింద స్వాధీనంచేసుకొని స్థానిక తాలూకా కచేరీలో జమకట్టారు.

## చిత్తూరులో పోలీసు కుటుంబాలకు కుట్టుమిషన్ల పంపిణీ

### యూనియన్ బ్యాంకి ఋణ సహాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, డిసెంబరు 21—రాయలసీమ అభివృద్ధి బోర్డు ప్రెసిడెంట్ శ్రీ నరసప్ప నిన్న ఇక్కడ పోలీసు క్లబ్బులో పోలీసు కుటుంబాలకు కుట్టుమిషన్లు పంచిపెట్టారు.

సభకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అధ్యక్షతవహించారు.

పోలీసు సూపరింటెండెంట్ స్వాగతం చెబుతూ ఆర్థిక స్థోమతలేని పోలీసు కుటుంబాలకు సహాయంచేసే లక్ష్యంతో, తేలిక పద్ధతిపై, ఎక్కువ వాయిదాలపై యూనియన్ బ్యాంకి కుట్టుమిషన్ల కొనుగోలుకు ఋణాలు ఇచ్చిందని అన్నారు.

ఈ పథకం కేంద్రం ద్వారా పోలీసు లకు యూనిఫారం కుట్టే పనులు అప్పగించగలమని ఆయన వివరించారు.

యూనియన్ బ్యాంకి మేనేజర్ శ్రీ మూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పర్చడానికి బ్యాంకి చేస్తున్న కృషిని వివరించారు.

అభివృద్ధి బోర్డు ప్రెసిడెంట్ శ్రీ నరసప్ప మాట్లాడుతూ, పోలీసు అధికారులు, బ్యాంకి పోలీసు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు.

పోలీసు సంక్షేమ కేంద్రానికి కుట్టుమిషన్లు ఉచితంగా బహూకరించినందుకు వెంకటేశ్వరా మోటార్స్ యజమాని అభినందించారు.

అనంతరం శ్రీ నరసప్ప మొగిలిలో పశువుల అప్పుత్పత్తి భవనానికి అయిన ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు వి. మొగిలిరెడ్డి, ఎస్. పి. చెంగలరాయనాయుడు, ఎమ్. ఎస్. లక్ష్మణ్, వెంకటేశ్వర చౌదరి, సుబ్బరామన్న, డాక్టరు రెడ్డివరెడ్డి, వి. తులసి రామకృష్ణారెడ్డి పథకం హాజరైనారు.

## పోస్టల్ ఇ.డి. సిబ్బంది సమస్యలు

### ఎం. పి. కి వివరణ

యలమంచిలి, డిసెంబరు 21—ఇటీవల విశాఖజిల్లా, యలమంచిలి కొత్తపేట పోస్టాఫీసు ఆవరణలో, ఇ. డి. పోస్టల్ ఉద్యోగుల సమావేశం. పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు అధ్యక్షతన జరిగినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. శ. సత్యనారాయణ శ్రీనాయుడుకు వినతి పత్రాన్ని సమర్పిస్తూ, ఇ. డి. ఉద్యోగులపిల్లలకు డిపార్టుమెంటులో ఉద్యోగ వసతులను కల్పించవలెనని, ప్రమోషన్ విషయంలో సర్వీసు నిబంధనను కొంతవరకు సవరించవలెనని, డిపార్టుమెంటులో చాకిరీదారులకు ఎలవెన్సును సమానంగా వీరికి ఇవ్వవలెనని కోరారు.

శ్రీ జి. సుబ్బారావు వందన సమర్పణంచేశారు.

## రాష్ట్రంలో నిరుపేదల నివేశన స్థలాలకు 10 కోట్ల కేటాయింపు

### సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, డిసెంబరు 21—నిరుపేదలకు నివేశన స్థలాలను ఎంచిపెట్టేందుకు 10 కోట్ల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రకటించారు.

హరిజనులు, గిరిజనులు ఇతర బలహీనవర్గాలు ఇక్కడికు సుమారు 40 కిలోమీటర్ల దూరానుండి లక్ష్యపరివుకోటలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అలా అన్నారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి తమ మద్దతును తెలియజేసేవిధంగా రాష్ట్రం అంతటా సభలు నిర్వహిస్తున్నారు.

కడచిన 18 నెలలలో ప్రభుత్వం ఎనిమిది కోట్ల వ్యయంతో రెండు లక్షల పట్టాలను ఎంచిపెట్టినట్లు కూడా శ్రీ భాట్టం వివరించారు.

ఈ సంవత్సరంలోనే నాలుగు లక్షల పట్టాలు ఎంచిపెట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది కూడా అయిన అన్నారు.

అత్యధిక పరిస్థితి ప్రకటించడానికి దారితీసిన పరిస్థితులను మంత్రి వివరించారు.

ఇబ్బందులపాలు, దళితవర్గాల జీవన పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రభుత్వం పట్టుపట్టలతో వున్నదని వచ్చే సంవత్సరం జూన్ అనడంలోగా 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని పూర్తిగా అమలు పరచడానికి ప్రభుత్వం పట్టుపట్టలతో వున్నదని కూడా శ్రీ భాట్టం పేర్కొన్నారు.

ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరచడానికి ప్రతిబంధకంగా నిలుస్తున్న మోసకారులను ఒక కింద కనిపెట్టి వుండాలని కూడా ఆయన హెచ్చరించారు.

వెనుకబడిన కులాల కమిటీ ప్రెసిడెంట్ శ్రీ జి. వి. అప్పారావు మాట్లాడుతూ, సన్నకారు రైతులనుంచి భూస్వాములవరకు అనుసరిస్తున్న పద్ధతులపట్ల విచారం వెలిబుచ్చారు.

చెరకు ఎండించే రైతులకు ఫ్యాక్టరీలలో అన్యాయం జరుగుతున్నదని. వారికి న్యాయం చేకూర్చవలసిందని కూడా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

పట్టాలను ఎంచిపెట్టడంలో జరుగుతున్న అవకతవకలను మాజీ శాసన సభ్యుడు కొల్లా అప్పలనాయుడు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

శ్రీయుతులు ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు, జి. వి. రమణ, పి. అప్పలనరసింహం, కె. హనుమన్. ఎల్. సింహాద్రి, అరాభుల అప్పారావు, ఎస్. పండితరావు, జి. వెంకటరావు ప్రభృతులు ప్రసంగించారు.

సభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది.

## చెరకు సాగు అభివృద్ధికి సబ్సిడీ పథకం

బొబ్బిలి, డిసెంబరు 21— బొబ్బిలి అమృతాపురం షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతాలలో అ డిమాండ్ స్ట్రెయిన్ వాటికు పిడి పథకానికి 500 రూపాయల బోనస్సు 30 వేల రూపాయల మేరకు సబ్సిడీ రూపంలో ఇవ్వడానికి నిశ్చయించినట్లు బొబ్బిలి షుగర్స్ కేన్ సూపరింటెండెంటు శ్రీ ఎ. రామారావు నిన్న ఇక్కడి చెప్పారు.

చెరకు ఎండించే రైతులకు చెరకు సాగుసమయంలో నీటిని సరఫరా చేయడానికి ప్రత్యేకమైన నీటి సరఫరా పథకాన్ని రూపొందించినట్లు అయిన వెల్లడించారు.

## కాంగ్రెసు నిలయం పొందిన వాటికి

బరోడా, సూరత్, రాజకోట జిల్లా ఎంపియటీలున్నాయి.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చీరకలూరిపేటలోని చుండి రంగనాయకులు కళాశాలకు వెళ్ళినప్పుడు ప్రిన్సిపాల్ శ్రీ దాలకృష్ణారావు, శ్రీ చుండి రంగనాయకులు ఆయనకు ప్రదాని జాతీయనిధి నిమిత్తం 1016 రూపాయల చెక్కును అందచేసినప్పటి ఫొటో

## శ్రీ విద్యకు అధిక ప్రాముఖ్యత ఇవ్వవలసిన ఆవశ్యకత

### —కోటసభలో గవర్నరు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 21— ఇక్కడికి 18 మైళ్ళ దూరంలోని కోటలో శ్రీమతి చేనేటి వనజాక్షమ్మ జూనియర్ కాలేజి భవనాలకు, నృత్యసంగీత కళాశాల భవనాలకు గవర్నరు శ్రీ ఓబులరెడ్డి మొన్న మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు. 60 వేల రూపాయిలు ఖరీదు చేసే భవనాలను నృత్య సంగీత కళాశాలకు, తన తండ్రి స్వర్గీయ నల్లపరెడ్డి స్మారకార్థం శ్రీమతి తిక్కవరపు రాజేశ్వరమ్మ విరాళంగా ఇచ్చారు.

ఈ కళాశాలకు ఒకటిన్నర లక్షలకు పైగా విరాళంగా ఇచ్చినదాతలు లయన్ వి. కృష్ణయ్యను, ఆయన భార్య శ్రీమతి వనజాక్షమ్మను గవర్నరు అభినందించారు.

కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి గవర్నరుకు స్వాగతం చెబుతూ, మహిళావిద్యార్థినికి కళాశాల తీసుకున్న చర్యలను వివరించి, భవనాలతో సహా కళాశాలను ప్రభుత్వానికి స్వాధీనంచేయడానికి సంసిద్ధత ప్రకటించారు.

కోట చేరువలోని అడ్డుగానిపాలెం కలికల రెసిడెన్షియల్ స్కూల్ చేరువలో లైట్ హౌస్ నిర్మాణం ఎత్తకాన్ని త్వరగా అమలు జరిపించవలసిందిగా కోరుతూ శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి గవర్నరుకు ఒక విజ్ఞప్తి సమర్పించారు.

### పరిహారం లేకుండా 11.75 ఎకరాల స్వాధీనం

పరిహారమేమీ కోరకుండా 11.75 ఎకరాలను శ్రీ శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వానికి సమర్పించి. అందుకు సంబంధించిన పత్రాలను గవర్నరుకు స్వాధీనంచేశారు.

ఆ సందర్భంగా గవర్నరు శ్రీ ఓబులరెడ్డి ప్రసంగిస్తూ, కుటుంబాన్ని నిర్వహించుకుంటోను, పిల్లలను పెంచి పెద్దవారిని చేయడంలోను మహిళలు అధిక కృషి చేస్తారు. కాబట్టి పురుషుల పర్యాయంలో స్త్రీల విద్యాశిక్షణ ఎక్కువ ముఖ్యమని అన్నారు. ఒక దేశం దారికత అదేశంలో ఎంత శాతం మహిళలు విద్యావంతులున్నారనే అంశంపై ఆధారపడి వుంటుందని గవర్నరు చెబుతూ, ఈ జూనియర్ కాలేజి దినదిన ప్రవర్ధమానమవుతుందని ఆశించారు.

గవర్నరు శ్రీ ఓబులరెడ్డి తన ప్రసంగం కొనసాగిస్తూ, మహిళా విద్యావ్యాప్తికి ప్రభుత్వం తాయకర్చులా కృషి చేస్తున్నదని వివరించి, మన భవిష్యత్ సమాజంలో మహిళ, కుటుంబంలో వాటి ప్రముఖ స్థానంలో వుందని పేర్కొంటూ విద్యార్థినులకు శిక్షణ యివ్వవలసిందిగా ప్రిన్సిపాల్‌కు, ఇతర అధ్యాపకులకు సలహాయిచ్చారు. కళాశాలకు తూరి విరాళాలు ఇచ్చిన దాతలను గవర్నరు అభినందించి, ఇతర జిల్లాలు ఈ జిల్లాను అనుసరించి పెంచుకుని వ్యవహరిస్తే విద్యారంగంలో ప్రత్యేకంగా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ టి. రామారావురెడ్డి వందన సమర్పణ చేశారు.

కోటకు గవర్నరు వెళ్ళగానే, కోట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. రెడ్డి. కళాశాల కమిటీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ పై. వేణుగోపాల రెడ్డి, నృత్య సంగీత కళాశాల కమిటీ కార్యదర్శి డాక్టర్ ఎన్. వి. శంకర్, ప్రిన్సిపాల్ శ్రీమతి ఇంద్రాణీరెడ్డి గవర్నరుకు స్వాగతం చెప్పారు.

### తుమ్మూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం గవర్నర్ తనిఖీ

గూడూరు, డిసెంబరు 21— 80 వేల రూపాయల గ్రాంటుతో పర్యటిస్తున్న తుమ్మూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని గవర్నరు శ్రీ ఎన్. ఓబులరెడ్డి తనిఖీ చేశారు. ఈ పథకం నిర్మాణం పూర్తి కావస్తున్నది. దీనివల్ల 120 హరిజన కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. 150 ఎకరాలు సాగవుతాయి. ఈ పథకానికి కావలసిన నీటిని సరఫరా చేయడానికి స్వర్ణముఖి నదిలో పెద్దచెరువు త్రవ్వుతున్నారు.

అగ్రహారంలోని ప్రజల విజ్ఞప్తికి గవర్నరు సమాధానం చెబుతూ, స్వర్ణముఖి వరదలవుంటి కాపాడడానికి తుమ్మూరు వద్ద వరదకట్ట నిర్మించే పంగతినిఅందుకు సంబంధించిన అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ దొంతిరెడ్డి సుబ్బారావురెడ్డి గవర్నరుకు ఒక వినతి పత్రం సమర్పించారు.

## హిందూపురంలో రిక్షాల పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, డిసెంబరు 21—అనంతపురంజిల్లా హిందూపురం సహకార రిక్షా డ్రైయివర్స్ సంఘ సభ్యులకు దు 15 వేల మదింపుకల 15 సైకిల్ రిక్షాలను సహకార రజకసంఘం సభ్యులకు దు 8,500 విలువ చేసే 18 ఇస్త్రీపెట్టెలను, వాగావాత్రలను జిల్లాకలెక్టరు శ్రీ కె. చక్రవర్తి ఇటీవల ఎంచిపెట్టారు.

కార్యక్రమం కొ ఎ రెటివ్ టౌన్ బ్యాంకిలో జరిగినది. జిల్లా రిజిస్ట్రారు శ్రీ లెద్దెమ్యొ స్వాగతం పలికారు. హిందూపురం కొ ఎరేటివ్ డివిజనల్ రిజిస్ట్రారు శ్రీ దన్నయ్య సమావేశంలో మాట్లాడారు.

### రోటరీ క్లబ్బు

హిందూపురం, డిసెంబరు 21—స్థానిక రోటరీక్లబ్బు సమావేశం నిన్న ప్రెసిడెంటు శ్రీ దాదా మొక్కపెద్దప్ప అధ్యక్షతన మొన్న జరిగినది. ఆవాయపు నిన్న ఆపెలెట్ కమిషనరు శ్రీ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనికంటాక్స్ అధికారి శ్రీ భుజంగరావు మరి సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ ఎ. సత్యనారాయణ ముఖ్యఅతిథినిసత్కరించారు. గవర్నరు (గవర్నర్ రిప్రజెంటేటివ్) శ్రీ టి. సీతారావు రోటరీజిల్లాల సమీక్షించారు. కార్యక్రమాన్ని శ్రీ పి. వి. సుబ్బారావు ఎందినసమన్వయం చేశారు.

## కులాల పట్టింపులేకుండా అందరికీ ఒకే హాస్టల్

### రాష్ట్ర గవర్నరు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 21— హరిజన, గిరిజన పిల్లలకు ప్రత్యేకంగా హాస్టల్స్ ఏర్పాటు చేయరాదని, కుల తత్వాన్ని నిర్మూలించాలంటే పేద పిల్లలందరికీ ఒకే హాస్టలు వుండాలని రాష్ట్ర గవర్నరు అభిప్రాయం వెలిబుచ్చారు. బాకాపులో ఆయన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## భారత్ హెవీప్లేట్స్ ఉత్పత్తి సామర్థ్యం

### సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెలడి

విశాఖపట్టణం, డిసెంబరు 21—భారత్ హెవీ ప్లేట్స్ సంస్థను రకరకాల సాధన సామాగ్రిని ఉత్పత్తి చేయగల శాఖగా మారుస్తే సంస్థ సామర్థ్యాన్ని సమకూర్చుకొంటున్నదని సంస్థ మేనేజింగ్ డైరెక్టరు లెఫ్టినెంట్ జనరల్ సుందరరావు ప్రకటించారు.

ఇతర సంస్థలకు చెందిన తయారీ అధికారులకు తాము శిక్షణగరిపే స్థితిలో వున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సామాగ్రిని ఉత్పత్తిచేసే సంస్థలలో నాణ్యత పరిరక్షణ, హేమీ విభాగాలను పటిష్టం చేయవలసిన అవసరం కలదని ఉత్పత్తి సంస్థలలోని తనిఖీ విభాగాలవద్ద గల రికార్డులు, పరికరాలట్లు పరిధాల సామర్థ్యం, నిపుణులను కంటికిందరదని కూడా ఇటీవల జరిపిన గోష్ఠి సూచించినట్టు అయిన పేర్కొన్నారు.

"ప్రాసెసింగ్ పరికరాల నాణ్యత" అన్న అంశంపై భారత్ హెవీప్లేట్ సంస్థ ఒక గోష్ఠిని జరిపింది. గోష్ఠి నిన్నటితో ముగిసింది.

# జంటనగరాల వార్తలు

## హైదరాబాద్‌లో శ్రీ రావు గోపాలరావుకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 21— తెలుగు చిత్రసీమలో కొత్తవారికి అవకాశం కల్పించాలని చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు సూచించారు.

ఇటీవల స్థానిక "లిటిల్ థియేటర్" వారు గాంధిభవన్‌లో ప్రముఖ రంగస్థల, చలనచిత్రనటుడు శ్రీరావు గోపాలరావుకు ఏర్పాటుచేసిన సన్మానసభలో ముఖ్య అతిథిగా వాల్గొన్న శ్రీ కేశవులు పై విధంగా చెప్పారు.

సన్మాన సభకు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాల స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను ప్రధాన సినీ నటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.

శ్రీ రావు గోపాలరావు దాదాపు పదేళ్ళుగా రంగస్థల నటుడుగా, చలనచిత్ర నటుడుగా తన ప్రతిభా సామర్థ్యాలతో ఆంధ్రదేశానికి ఎనలేని కృషిచేశారని శ్రీ కేశవులు ప్రశంసించారు.

లిటిల్ థియేటర్ తరపున శ్రీ రావు గోపాలరావుకు శ్రీ గుమ్మడి పట్టాలాలు బహూకరించారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ రావు గోపాలరావు ఉద్వేగభరిత సమాధానం చెప్పారు.

అంతకుముందు శాసనమండలిసభ్యుడు, ప్రభుత్వ ధ్వన్యనుకరణ ప్రవీణుడు శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్, శ్రీసి.ఎస్ రావు శ్రీ వాసిరెడ్డి నారాయణరావు ప్రభృతులు శ్రీ రావు గోపాలరావు నటనాకౌశల్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా మద్రాసు కృష్ణమాచారి దర్శకత్వంలో "లారెల్" నాటికను, "పారిజాతాపహరణం" నృత్య నాటికను ప్రదర్శించారు.

తొలుత సంస్థ అధ్యక్షుడు శ్రీ రామబ్రహ్మచారి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎం. సోమేశ్వరరావు వందన సమర్పణచేశారు.

## సికింద్రాబాదులోని లైసెన్సు లేని చిల్లర వ్యాపారులకు జరిమానాలు

హైదరాబాదు, డిసెంబరు 21—పబ్బ్ గార్డెన్ రోడ్డు, సికింద్రాబాదు, స్టేషన్ రోడ్డులో లైసెన్సులు లేకుండా వస్త్రకం చేసుకొంటున్న 21మంది చిల్లరవ్యాపారులను పరిధిలోని నారమణినీల్ కార్పొరేషన్ సంబంధాధికారి 885 రూపాయల మేరకు అపరాధ సుంకం విధించింది.

## బీడీ (తునికి) ఆకు ఖరీదు బస్తా ధర నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 21—వచ్చే జూన్ మాసాంతంలో ముగిసే సంవత్సరానికి బీడీ (తునికి) ఆకు ఖరీదు బస్తాకు ప్రాంతాన్ని అనుసరించి, 60 రూపాయల నుంచి 80 రూపాయలకు నిర్ణయించినట్లు ప్రభుత్వం నిన్న గెజిట్ ప్రకటనచేసింది.

## కత్తి పేరుశనగ నూనె అమ్మకం ఆరోపణపై ఇద్దరికి జరిమానాలు

హైదరాబాదు, డిసెంబరు 21—కత్తి పేరుశనగ నూనె అమ్మిన నేరానికి తాత శంకరయ్యకు, బాబర్-ఇలాల్ అనే ఇద్దరు వర్తకులకు ఎనకొండవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ విచారించి జరిమానాయే రూపాయలు అపరాధ సుంకం విధించారు.

## కుమారి జలజ రంగపూజ

హైదరాబాద్, డిసెంబరు 21—మారుతున్న ప్రజా జీవితానికి అనుగుణంగా నాట్యాన్నుపలచి కళకు, సాధారణ జనానికి మధ్యవున్న అగాధాన్ని తొలగించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు సూచించారు.

ఇటీవల రవీంద్రభారతిలో కుమారి జలజ "రంగపూజ" ఉత్సవానికి అధ్యక్షతవహించి ఆయన పై సూచన చేశారు.

ఈ ఉత్సవంలో ముఖ్య అతిథిగా అసెంబ్లీ స్పీకర్ శ్రీ దామోదరంటిరెడ్డి వాల్గొన్నారు. సభలో రాష్ట్ర సంగీతనాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాల స్వామి కూడా ప్రసంగించారు.

### ఫుట్ రేసర్ బ్రూక్ బాండ్ కార్మిక సంఘం

హైదరాబాదు, డిసెంబరు 21. రాష్ట్ర బ్రూక్ బాండ్ కార్మిక సంఘం మీట కెనర్ శాఖకు సూతనాధ్యక్షుడు కొత్తపల్లిలో శ్రీ ఎం. ఎ. ఖాన్, మహ్మద్ షేక్‌అలీ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరునిక రాష్ట్ర గవర్నరు అర్చనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, డిసెంబరు 21—రాష్ట్ర గవర్నరు శ్రీ ఎన్. ఓబులరెడ్డి వారాలు నుంచి తమ ఎత్తి పూజారియాకి తరిగి మెట్టు లోపలి అకస్మాత్తుగా ఇక్కడికి ఆగి శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు కేటుబుడు చేయబడుతూనే సరిహద్దుగా శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలోకి మామూలు యాత్రికులవలె ప్రవేశించి ఈశ్వరుడికి నిరాడంబరంగా అర్చనలు జరిపారు.

గవర్నరు శ్రీ ఓబులరెడ్డి అలయానికి వచ్చినట్లు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు తెలుపగా తెలిసింది.

ఎలాంటి అలంకారాలు లేకుండా నిరాడంబరంగా శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించిన తొలి రాష్ట్ర ప్రముఖుడు ఈయనే.

# శ్రీకాళహస్తి ప్రాంతంలో 2 రోడ్లకు 120 లక్షలు

## ప్రభుత్వం మంజూరుచేసినట్లు ఎం.ఎల్.ఎ. వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, డిసెంబరు 21— చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తినుంచి తొండవరం మీదుగా పాపానాయుడుపేట రోడ్డును, శ్రీకాళహస్తి నుంచి వెంకటగిరినాయుడుపేట రోడ్డునుకలిపే కావరం రోడ్డును లోప్రి రోడ్డు, భవనాలశాఖవారు స్వాధీనం చేసుకొని, వాటి అభివృద్ధి కోసం మొత్తం 120 లక్షలరూపాయలను మంజూరు చేశారు.

వచ్చే విద్యా సంవత్సరంలో శ్రీకాళహస్తిలో ఐ.టి.ఐ. ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంవారు అంగీకరించారు.

వచ్చే విద్యా సంవత్సరంలోనే శ్రీకాళహస్తిలో బాలికలకు జూనియరు కాలేజీని ప్రారంభించనున్నారు.

కడచిన రెండు దశాబ్దాలుగా రైతాంగాన్ని వేధిస్తున్న సమస్య సర్దుబాటు గొల్లపల్లి గ్రామాలను రిజర్వు అటవీ ప్రాంతంనుంచి తొలగించడంతో తీరిపోయినది.

పరితంగా రెండువేల ఎకరాల భూమిని పట్టాలు లభించగలవు.

పెన్నలపాడుకు లిఫ్ట్ ఇరిగేషన్‌ను మంజూరు చేశారు.

తమ విజ్ఞప్తిమేరకు రాష్ట్రప్రభుత్వం వెంట వెంటనే ఇట్టి సౌకర్యాలను ప్రజలకు కల్పించినందుకు ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు శాసనసభ్యులు శ్రీ పి. దశరథరామిరెడ్డి కృతజ్ఞతలను తెలియచేశారు.

### గీతా జయంతి

శ్రీకాళహస్తి, డిసెంబరు 21— ఇటీవల స్థానిక శ్రీకాళహస్తిక్షేత్ర దేవస్థానం వారు గీతా జయంతి పెద్దఎత్తున జరిపారు. స్వామి విద్యానంద చెందుకు అధ్యక్షత వహించారు. పెక్కుమంది ప్రముఖ

# పెట్రోలు ధర విషయంలో పోటీ నివారణకు ఒప్పందం

## —ఉత్పత్తి దేశాల సంస్థ ఆశాభావం



వియన్నా, డిసెంబరు 21— ప్రపంచంలో పెట్రోలును గిరాకి పుంజుకుంటున్న దశలో ధరల విషయమై పోటీని నివారించడానికి ఉత్పత్తిచేసే దేశాలు కలసికట్టుగా చర్యలు తైకొనడం సాధ్యమన్న విశ్వాసాన్ని పెట్రోలు ఉత్పత్తిచేసే దేశాల సదస్సు వ్యక్తంచేసింది.

రకరకాల క్రూడ్ ఆయిల్‌కు ధరలను కనీసం నటోపు భవిష్యత్తులైనా నిర్ణయించే విషయంలో నేడు ఒప్పందం కుదరవచ్చునని ఈ 13 దేశాల సభ ఆశిస్తున్నది.

పశ్చిమ దేశాలలో పోటీకి తట్టుకొనడానికి వీలుగా కొన్ని దేశాలు తమ పెట్రోలు ధరలను తగ్గించగా అలా తగ్గించడం నీతి విరుద్ధమైన వ్యాపారమని మరికొన్ని దేశాలు భావిస్తున్నవి.

ఏదో ఒప్పందం కుదరగలదని ఈ పక్షకు వరసగా హాజరయ్యే దేశాల ప్రతినిధులలో చాలమంది భావిస్తున్నారు. అయితే ధర విషయంలో ఒకే విధానాన్ని అనుసరించడానికి ఇది అదనైన ప్రేరణగా పెక్కు దేశాలు భావిస్తున్నాయి.

సల్లగొండజిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తొలిరోజు అంతర్రాష్ట్రసివిల్ ఫొటో. పి. వి. వి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ. మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డిలను కూడా ఫొటోలో చూడవచ్చు

## సంకెళ్లకుతోడు ప్రేమ శృంఖలాలు

రంగూన్, డిసెంబరు 21— జైలులో కారాగారశిక్ష అనుభవిస్తున్న రెండు జంటలకు జైలులోనే గతవారం పెళ్ళిళ్ళు జరిగాయి.

కళ్యాణమంటపంగా మారిన అదే జైలే కనుక పాపం పెళ్ళి ముహూర్తం సమయంలోకూడా వధూవరుల చేతులకు సంకెళ్ళు వున్నాయి సంకెళ్ళు బాధాకరం కావచ్చునేగాని ప్రేమ శృంఖలాలు అలా కాదుకదా!

# అర్జెంటీనా వైమానిక దళంలో తిరుగుబాటు ముగింపు

బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 21— ప్రెసిడెంట్ పెరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైమానిక దళంలోని మితవాద పక్షం చేసిన తిరుగుబాటు రక్తపాతం లేకుండా నేటి తెల్లవారుఝామున సమసిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

బ్యూనస్ ఎయిర్స్‌నగరం అవతల గల మొరాన్ వైమానిక స్థావరంలో తిరుగుబాటు నాయకులు తమ అధికారులు ఇచ్చే ఆదేశాలను ఎదురు చెప్పకుండా యథావిధిగా పాటించుతున్నారని ప్రెసిడెంట్ భవనం నుంచి వెలువడిన అధికార ప్రకటన వల్ల తెలుస్తున్నది.

(తొలివార్తలు)

బ్యూనోస్‌ఎయిర్స్, డిసెంబరు 21— గత గురువారం నుంచి మితవాద తిరుగుబాటు దళాల ఆధీనంలో వున్న వైమానిక స్థావరాలపై అర్జెంటీనా వైమానిక దళానికి చెందిన విమానాలు బాంబులు ప్రారంభించాయి.

బాంబింగ్ ప్రారంభించడంతోనే వైమానికదళం ప్రధాన కార్యాలయం తిరుగుబాటుదారులకు లొంగిపోయినట్టు ప్రకటించింది.

వైమానిక దళం ఒక ప్రకటన చేస్తూ, భారత కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం 6.00 గంటల నుంచి తిరుగుబాటు చేసినవారిపై దాడులు జరపవలసిందిగా ఆజ్ఞలు జారీచేసింది.

తిరుగుబాటు నాయకుడు జనరల్ లోపెస్ కాంపెరిసి తన ప్రభుత్వ వ్యతిరేక విధానాన్ని విడనాడడానికి నిరాకరించిన తర్వాత తిరుగుబాటు స్థావరాలపై దాడులు చేయవలసిందిగా వైమానిక దళానికి ఆజ్ఞలు జారీచేసినట్టు ఆ ప్రకటనలో వివరించారు.

బాంబింగ్ ప్రారంభమైనదని, తిరుగుబాటుదారుల కేంద్రమైన మహోక వైమానిక స్థావరాన్ని ప్రభుత్వ విమానాలు ధ్వంసంచేశాయని ఆ ప్రకటనలో తెలుపబడింది.

### ప్రెసిడెంటు ఇసాబెల్ పెరాన్ ప్రకటన

తన రాజీనామాను కోరుతూ వైమానిక దళం నేడు ప్రారంభించిన తిరుగుబాటును పరిష్కరించగలుగుతున్నామని మొత్తం దేశం ప్రశాంతంగా వున్నదని ప్రెసిడెంట్ ఇసాబెల్ పెరాన్ నిన్నరాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రెసిడెంటు విధేయులుగా వున్న వైమానికదళం తిరుగుబాటుదారుల వైమానిక స్థావరాలపై రెండు గంటలు దాడి చేసిన తర్వాత శ్రీమతి పెరాన్ ఈ ప్రకటన విడుదలచేశారు.

ఈ దాడులలో ఎవరు గాయపడలేదు.

ఈ తిరుగుబాటు వైమానిక దళానికి మాత్రమే పరిమితమైనదని అయన చెప్పారు.

దేశంలో పరిస్థితి గందరగోళ పరచడానికి వచ్చే పరిణామాలను నమ్మవలసినవి ప్రజలకు ప్రెసిడెంట్ పెరాన్ హెచ్చరిక చేశారు.

తమిళనాడు ప్రభుత్వం పన్నుల వసూళ్ళ పథకాలలో ఎరిచేసే శ్రీజన్నాథన్ అనే మూడవ పంచాయతీని పిర్యాదులు లేకుండా ఏరివేసి కరణం చేయించినట్టు పత్రికలు వార్త ప్రచురించాయి.

## సర్వసాధారణ వార్తలు

### కాంగ్రెసు మహాసభ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21— మాజీ రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ విన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావుతో డండీఘర్‌లో జరగనున్న కాంగ్రెసు మహాసభ కార్యక్రమాల గురించి చర్చించారు.

### శ్రీ ఎ. కె. ఆంథోనీ ఢిల్లీ పయనం

కొచ్చిన్, డిసెంబరు 21— కేరళ కాంగ్రెసుసంస్థాగతమంత్రివర్గంలోకి చేర్చుకొనే విషయమై అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో తుదిరూపు ఒప్పందం గురించి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి వివరించడానికి కేరళప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంథోనీ నేడిక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

కర్నాటక శాసనసభల బడ్జెట్ సమావేశాలు వచ్చే ఫిబ్రవరి రెండవ తేదీనుంచి ప్రారంభం కాగలవని బెంగుళూరు వార్త.

## వర్గీకృత ప్రకటనలు

### CHANGE OF NAME

I Yeleti Satyanarayana, son of Anjaiah, aged 34 years working as Advocate and residing at Parnasala, Tarakaturu Post Bandar Taluk Police Station, Krishna District, hereby give public intimation of my intention to change my existing name as Yeleti Satyavardhan.

Yeleti Satyanaryana.

### అమ్మకము

సన్‌మైకా వ్యాపారస్థులకు శుభవార్త. 15-12-75 నుండి సరికొత్త డిజైన్లతో హోల్‌సేల్‌గా అమ్మ బడును నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీసువద్ద విజయవాడ-2

సన్‌మైకాలో అమర్చబడిన 40 మంత మందులకు 6000-లు. సన్ మైకాతో అమర్చబడిన 40మందుల్చేబుల్సుకు 2000 లకు అమ్మబడును నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీసువద్ద, విజయవాడ-2.

### కావలెను

మా డివిజనుకు సమీపంలో తెలుపు-నలుపు చిత్రములో చూపిన సాంకేతిక నిపుణులు సినిమాటోగ్రఫీయులు కావలెను, తమ భద్రతకు తగిన లోపాలు కొరవడి పని, ఫిటరేసర్ సిరింగ్ (శ్రీ ఏంబల్ పెర్సెచర్ మంత్రమ్ రోడ్ కరీంనగర్ లేదా 7/2 అరండెల్ రోడు, మాంబలం-33.

# ఈఏడాది 100 కోట్ల మేరకు ఉక్కు ఎగుమతులకు అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 21— ఉక్కు ఎగుమతి మార్కెట్‌లో ఇండియా పెద్ద ఎత్తున ప్రవేశించింది వివిధ దేశాలకు 50 కోట్ల రూపాయల విలువచేసే ఉక్కు వస్తువులను ఎగుమతిచేయనున్నట్టు కోరే 15 కంపెనీలకు ఇంటర్నేషనల్ లిమిటెడ్ గెలుచుకున్నది.

ప్రపంచంలోని పలు దేశాలనుంచి కొండర్లురాగా. ఈఉక్కుకు 22 కోటిరూపాయల విలువచేసే 1.22 000 టన్నుల ఉక్కువస్తువులను సప్లయిచేసే రెండు కాంట్రాక్టులు ఈ సంస్థ గెలుచుకున్నదని అధికార పత్రికా ప్రకటనలో వున్నది. ఈ రెండు కంట్రాక్టులు లాభాకు దిక్కు ఇండియా ఇప్పుడు వచ్చినట్టు మార్చుకొనడానికి వీలయిన విదేశీ ద్రవ్యంగా లభిస్తుంది.

వీటిలో ఒక కంట్రాక్టు ఒక లక్ష టన్నుల నిర్మాణం పనులకు ఉపయోగపడే ఉక్కు సరంజామా సప్లయికి సంబంధించినది రెండవ కంట్రాక్టు ప్రకారం 22 వేల టన్నుల రేలు ఎక్సాలను ఈజిప్టుకు సప్లయి చేయాలి. ఈ కంట్రాక్టు ప్రకారం ఉక్కు వస్తువులను ఈజిప్టుకు నౌకలలో పంపించడం వచ్చే మూడు నాలుగు ప్రారంభమై 1976 మార్చిలో పూర్తి అవుతుంది.

మొత్తం 2005కోట్ల రూపాయల ఖరీదు చేసే ఉక్కు వస్తువుల సప్లయికి అర్డర్లు రాగా ఇంత వరకు 53 కోట్ల ఖరీదు చేసే ఉక్కు వస్తువులు నౌకలలో ఎగుమతి అయ్యాయి.

ఈ సంవత్సరం ఇండియా నుంచి మొత్తం 100 కోటిరూపాయల ఖరీదు చేసే ఉక్కు వస్తువుల సప్లయికి అర్డర్లు రాగా ఇంత వరకు 53 కోట్ల ఖరీదు చేసే ఉక్కు వస్తువులు నౌకలలో ఎగుమతి అయ్యాయి.

ఈ సంవత్సరం ఇండియా నుంచి మొత్తం 100 కోటిరూపాయల ఖరీదు చేసే ఉక్కు వస్తువుల సప్లయికి అర్డర్లు రాగా ఇంత వరకు 53 కోట్ల ఖరీదు చేసే ఉక్కు వస్తువులు నౌకలలో ఎగుమతి అయ్యాయి. ఇంకా అవకాశం వున్నది.

## వారసులకు కూడా ఆదాయం చేకూర్చే డిపాజిట్ పథకం

### బెంగుళూరులోని ప్రైవేట్ బ్యాంకునే అమలు

న్యూఢిల్లి, డిసెంబరు 21— ఒక వ్యక్తికి జీవితాంతం నెలవారీ ఆదాయం సంపాదించి పెట్టడమేగాక, అతని వారసులకు కూడా ఆదాయం చేకూర్చిపెట్టే ఒక డిపాజిట్ పథకాన్ని బెంగుళూరుకు చెందిన ఒక ప్రయివేటు బ్యాంకు వచ్చే జనవరి మొదటి తేదీ నుంచి అమలు పరచనున్నది.

ఆ బ్యాంకు చైర్మన్ శ్రీ ఎం. వి. ఎస్. శెట్టి మొన్న పత్రికల వారితో మాటాడుతూ "ఎరంబర్ డిపాజిట్ స్కీము" రిటైర్‌మెంట్ సౌకర్యాలు కలిగించే అపూర్వమైన అవకాశం అని అన్నారు.

ఈ పథకం ప్రకారం డిపాజిట్ చేసే వ్యక్తి తన డిపాజిట్ మొత్తాన్ని 84 నెలవారీ వాయిదాలలో చెల్లించవచ్చు. ఆ వ్యక్తి నెలవారీ కాలాలు కొనసాగినే ప్రయోజనాన్నిబట్టి మొత్తం డిపాజిట్‌ను నిర్ణయిస్తారు 85 వ నెల తర్వాతనుంచి ఆ వ్యక్తికి లాభంతో చెల్లింపులు జరుగుతాయి.

పిల్లల విద్యావివాహాలను జరుకునేందుకు వీలుగా మరొక ఎత్తుకాన్ని అమలు పరిచాలని యోచిస్తున్నట్టు శ్రీ శెట్టి చెప్పారు

దక్షిణాదిన కేంద్రీకృతమై వున్న తమ బ్యాంకు శాఖలను ఇతర భారత దేశంలో కూడా ప్రారంభించే యోచన వుందని అయన చెప్పారు.

## పారిశ్రామికవేత్తలకు ప్రజలపట్ల బాధ్యత

### పణాకా సంఘం ఉపాధ్యక్షుడు హక్సర్

బొంబాయి డిసెంబరు 21— పారిశ్రామికవేత్తలు ప్రజలపట్ల తమ బాధ్యతలను గుర్తించకుండా త్వరగా లాభాలు సంపాదించాలని కొరుకొనడంకన్న అటువంటివారు పరిశ్రమనుంచి దూరంగా వుండడం మంచిదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్ మొన్న ఉద్ఘాటించారు.

వాణిజ్యలోని ఐ.ఐ.టి.లో పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, అభివృద్ధి సంస్థలు, జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థలకోసం ఏర్పాటయిన గోష్ఠికి శ్రీ హక్సర్ ప్రారంభోత్సవం చేశారు.

## ఇండియన్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా బేడి

బొంబాయి, డిసెంబరు 21— ఓపెనింగ్ బేడి ఇండియన్ క్రికెట్ టీముకు వాయవ్యంగా నియమితులయ్యారు. న్యూజిలాండ్, వెస్టిండీస్‌లో వర్యటించే భారత జట్టుకు అయన నాయకత్వం వహించారు.

ఇటీవల శ్రీలంకలో జరిగిన అనధికార టెస్టు పోటీలలో శ్రీ బేడి భారతజట్టుకు నాయకుడుగా వ్యవహరించారు. శ్రీ బేడి ప్రస్తుతం లోని. కొద్ది చేటి స్పిన్నర్లలో ఒకరు.

### అనంద్ అమృతరాజ్‌కు రెండు విజయాలు

బొంబాయి, డిసెంబరు 21— నిన్న ముగిసిన బొంబాయి టెంపాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్, డబుల్స్ పోటీలలోను అనంద్ అమృతరాజ్ గెలుపొందారు.

## గుంటూరులో మ్యూజియం స్థితి

(2వ పేజీ తరువాయి)

చేశారు. ఈ విన్నమొత్తం మ్యూజియం భవనాన్ని దాగుచేయడానికిగాను. పునర్నిర్మాణం చేయడానికిగాని చాలదని శ్రీ రెడ్డి తెలియజేశారు. ఎందరో ధనాఢ్యులవున్న ఈ గుంటూరు పట్టణంలో మ్యూజియం పునరుద్ధరణకు ఎవరు ముందుకురాలేదు.

ఈ సమయంలో గతంలో గుంటూరు జిల్లా కలెక్టరుగా పనిచేసిన శ్రీ రామోనీ అయ్యర్ కొనున్న అర్కియాలజీ డిపార్టుమెంట్ ఈ మ్యూజియంను తీసుకొంటామని ప్రతిపాదించారు. కొనసంతం తక్షణమే అమోదించి. మ్యూజియంలోని కళాఖండాలను ఇతర ప్రాంతాలకు తరలించారన్నారు. దీనిపుడిక ప్రాముఖ్యతకంగా డిపార్టుమెంట్ తీసుకొంటారు. మ్యూజియంలో అర్కియాలజీ డిపార్టుమెంట్ స్వాధీనంచేశారు

ఇదేమాట నుంచి ఆర్కియాలజీ డిపార్టుమెంట్ ఒక రిసెర్చి స్కాలరును గుంటూరు నుంచి మ్యూజియంలోని శిల్పాల ఎట్టికను తయారుచేయించింది.

కాని మ్యూజియం భవన పునరుద్ధరణ విషయంమాత్రం రేపోమాపో మ్యూజియం పునరుద్ధరించడానికి డిపార్టుమెంట్ 20 వేల రూపాయలు మంజూరు. కొనసంతం 20 లక్షల మ్యూజియం పునరుద్ధరించవచ్చునని ఆ విధంగా ప్రజలకు వివరించారు. ఈ విషయాన్నిగురించి హైదరాబాదులోని పురావస్తుశాఖ సిరిలేకి జిల్లా కలెక్టరు, శ్రీ కె. చంద్రమౌళి మ్యూజియం పునరుద్ధరణకు అవసరాలను గైకొనవలసినదని విజ్ఞప్తి చేశారు.

శ్రీ నారా విజ్ఞప్తిపరిశీలనంగా శ్రీచంద్రమౌళి ప్రాంతీయ గ్రంథాలయాధికారి తమితమలతో చర్చలు జరిపి తగుచర్యలు గైకొనే పనులలో లభిస్తే జరిపి అయ్యారు.

మళ్ళీ మ్యూజియం కథ మొదటికి వచ్చింది. ఇటీవల భారీగా పడిన వర్షాల ఫలితంగా. మ్యూజియం భవనం కూడా పరిస్థితి సంపాదించి కనబడుతున్నది శిథిల మయ్యే ప్రమాదం వెనుక మ్యూజియం నామరూపాలు లేకుండా పోయే పరిస్థితి వచ్చింది.

అందువలన మ్యూజియంను పరిరక్షించడానికి తగు చర్యలను ప్రభుత్వం వెంటనే గైకొనడానికి ప్రజలు పత్రికలు తీసుకు రావాలి సంవత్సరం క్రితం 40 వేల పురుద్ధరణ ప్రణాళిక ఇప్పుడు 60 వేలకు పైగా పెరిగింది. కాబట్టి ఆగు చేయకుండా, గుంటూరులోవున్న ఏకైక జిల్లాభవన ప్రదర్శనశాలను రక్షించాలి. గుంటూరు పట్టణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలి.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, గుంటూరు.

## ప్రాథమిక స్థాయినుంచి సంగీత శిక్షణ

### నిర్బంధంగా నేర్పాలని శ్రీ తంబుచ్చిలక్ష్మి సూచన

మద్రాసు, డిసెంబరు 21— ప్రాథమిక స్థాయినుంచి యూనివర్సిటీ స్థాయివరకు విద్యతోపాటు సంగీత శిక్షణకూడా నిర్బంధంగా గురుపాలని ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి నిన్న విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ ఫైన్ ఆర్ట్స్ సొసైటీ 43 వ వార్షిక సమావేశానికి అమె అధ్యక్షత వహిస్తూ. మన దేశంలో వేదకాలాల నుంచి సంగీతం అరాధన ప్రాధాన్యమైన దని. అది భక్తి సంబంధమైనదని అన్నారు.

## దేశంలో 166 లక్షల మందికి కుటుంబ నియంత్రణ అపరేషను

బెంగుళూరు డిసెంబరు 21— దేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలుచేయడం ప్రారంభించిన నాటి నుంచి గత ఆగస్టు నెల వరకు 166.9 లక్షల మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగినట్టు ఇక్కడి విశ్వదలైన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

గర్భధారణ వయస్సులో ఉన్న 55.8 లక్షల మంది మహిళలకు ఉచితంగా లూపులను అమర్చడం జరిగింది.

ఎక్షిణాది రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల విషయంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రథమ, ద్వితీయ స్థానాలలో వున్నాయి. ఈ సమీక్షకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 18 45 340 శస్త్రచికిత్సలు జరిగాయి.

కంబోడియాను మరింతగా సహాయాన్ని లభ్యంచేయడానికి యుగోస్లావియా వాగ్దానం చేసినట్టు బెల్గ్రేడ్ వార్త.

## రష్యాకు ఇండియా కాఫీగింజలు

### ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లి, డిసెంబరు 21— సోవియట్ యూనియన్‌కు 1976లో 12 వేల 500 టన్నుల కాఫీ గింజలను ఎగుమతి చేయడానికి సంబంధించిన ఒప్పందంపై ఇండియా, రష్యాలు సంతకాలు చేసినాయి.

ఇండియా 15 కోట్ల రూపాయలు విలువచేసే కాఫీ గింజలు ఎగుమతి చేయవలసివుంటుంది.

ఈ ఒప్పందంపై కాఫీబోర్డు చీఫ్ హార్టికల్చరిస్టు సరిన శ్రీ బి. కృష్ణమూర్తి, సోవియట్ దిగుమతుల విభాగం అధికారి నజుగొర్నోవ్ మొన్నసాయంత్రం సంతకాలు చేశారు.

## తూర్పు టిమోర్‌లో తాత్కాలిక ప్రభుత్వం

### ఇండోనేసియా అనుకూల పక్షాలచే ఏర్పాటు

జకార్తా, డిసెంబరు 21— తూర్పు టిమోర్‌లోని ఇండోనేసియా అనుకూల పక్షాలు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టు ఇండోనేసియా విదేశాంగ మంత్రి అలీ మాలికి మొన్న చెప్పారు.

విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయంలో విద్యార్థి ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ అయన ఈ విషయం చెప్పారు అయితే. ప్రభుత్వ స్వరూపం గురించి ఆయన వివరించలేదు

రెండు వారాల క్రితం ఫ్రెటిలిన్ పక్షం తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి. తూర్పు టిమోర్‌ను స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించింది.

# ప్రధాని విధానాలకు గుజరాత్ ప్రజల మద్దతు

## జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలపట్ల శిబిరువా వ్యాఖ్య

న్యూఢిల్లి, డిసెంబరు 21— గుజరాత్‌లోని జిల్లా పంచాయతీలు, తాలూకా పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెసుపార్టు ఘనవిజయాన్నిబట్టి 'కాంగ్రెసు విధానాలకు, ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని ఆ రాష్ట్రంలోని ప్రజలు బలంగా సమర్థిస్తున్నారని' విశ్వదిమయి పరిషత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా మొన్న రాత్రి వ్యాఖ్యానించారు.

### శ్రీ జగ్జీవన్‌రామ్ వ్యాఖ్య

న్యూఢిల్లి, డిసెంబరు 21— గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసువారి విజయాన్ని ప్రధానమంత్రి ఎలిమినేటర్ 20 అంశాల కార్యక్రమం పలితంగా పునరుద్ధరించబడిన ప్రధాన జాతీయ ఉద్దేశ్యాలతో కలిపివున్న అవగాహన ప్రజల ఆదరణకు గురి అయిందని కేంద్ర మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ అభివర్ణించారు గుజరాత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హితేంద్ర దేశాయి అభినందిస్తూ, అయన ఒక టెలిగ్రాం పంపించారు.

### గుజరాత్ ముఖ్యమంత్రి వ్యాఖ్య

అహమ్మదాబాద్, డిసెంబరు 21— పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు వారి పనితీరుపట్ల ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వాన్ని ఆ రాష్ట్రంలోని ప్రజలు బలంగా సమర్థిస్తున్నారని విశ్వదిమయి పరిషత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా మొన్న రాత్రి వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలోని మొత్తం 18 జిల్లా పంచాయతీలలోను ఏమూడింటిలో, 182 తాలూకా పంచాయతీలలో 98 తాలూకా పంచాయతీలను గెలుచుకొనడంద్వారా గుజరాతీలు ఇందిరా ప్రవేశపెట్టిన కాంగ్రెసు పోరాటం ఉత్తేజించింది ఈ ఎన్నికలు ఈ నెల 13 నుంచి 17 వ తేదీవరకు జరిగాయి

మిగతా అయిదు జిల్లా పంచాయతీలలో, 84 తాలూకా పంచాయతీలకు పంచ ఆర్థికసంవత్సరం కొన్నది.

రాష్ట్ర మంత్రులు ఖరీదు ఈ ఎన్నికల తాలూకు పోటీకు మూడు రోజులు మిగిలి వెళ్ళి తుది పలితాలను విన్న నాయంత్రం ప్రకటించారు

## ఎన్నికల తుది ఫలితాలు

అహమ్మదాబాద్, డిసెంబరు 21— గుజరాత్ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు వారి పనితీరుపట్ల ప్రజలు ఇచ్చిన తీర్పు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బరువా పలికి మిన్న అంటారు. అంతకంటే ఈ ఎన్నికలలో జయాపజయాలను పరిగణనలో చేసిన ప్రకటనలో ప్రతిపక్షంవారి ఎన్నికలలో కంటే ఆ ఎన్నికలలో ఎక్కువ పలితాలను సాధించిన పేర్కొన్నారు

ఎన్నికల తుది ఫలితాలు

అహమ్మదాబాద్, డిసెంబరు 21

# వచ్చే ఫిబ్రవరిలో విజయవాడలో ఎగ్జిబిషన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 21— కృష్ణా పారిశ్రామిక, వ్యాపారాయిక ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతి సంవత్సరం విజయవాడలో ఎగ్జిబిషన్ నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు అయింది. ప్రతిసంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా ఎగ్జిబిషన్‌ను సొసైటీ ఏర్పాటు చేస్తున్నది. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 19వ తేదీవరకు రోజూ సాయంత్రం వేళలో నాలుగు గంటల నుంచి పది గంటల వరకు ఎగ్జిబిషన్‌ను ప్రజలు తిలకించవచ్చు.

ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడానికి. లాభదాయకంగా. ప్రయోజనకరంగా దానిని నిర్వహించడానికి తగిన ప్రదేశం విజయవాడ పట్టణంలోను, పరిసరాలలోను దొరకడం ఎనిమిదిన్నర లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. వీరుకాక నిత్యం. విజయవాడకు వివిధ వ్యవహారాల నిమిత్తం వచ్చి వెళ్ళేవారి సంఖ్య లక్ష మందికి పైగా వుంటుంది

రాష్ట్రంలో పెద్ద మార్కెటింగ్ కేంద్రంగా పేర్కొనబడుతున్న విజయవాడలో సుమారుగా సుమారు 600 కోట్ల మేరకు వాణిజ్యం జరుగుతుందని ఎగ్జిబిషన్ సంబంధించి పనిచేసే వ్యవహారాలు చూసే శ్రీ కొత్తపల్లి సరసయ్య అంటారు పేర్కొన్నారు. ఈ దృష్ట్యా వివిధ వస్తువులు అమ్మేవారికి కొనుగోలు చేసే వారికిరూపా కేంద్రంగా వుండగల ఎగ్జిబిషన్ ఏర్పాటుకు విజయవాడ అనువైనదని పలువురు,

పివిధరకాల వస్తువులు ఉత్పత్తిదారులు. మార్కెటింగ్ చేసేవారికి తమ ఉత్పత్తులను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించవలసిందిగా రాష్ట్రంలోనివారిని. ఇతర ప్రాంతాలలోనివారినికూడా విజ్ఞాపనలు అహ్వానిస్తున్నారు.

గ్రామీణ పారిశ్రామికరణను తెలిపే ఫొటోగ్రాఫులు, చిత్రాలతోను, స్థానికంగా రాష్ట్రేతర ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే వస్తువులను ప్రదర్శించడానికి వీలుగా పెక్కు పెవిలియన్‌లను ఏర్పాటు చేస్తారు

వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్లు తయారు చేసే పరిశ్రమల వారికి పాడి పరిశ్రమకు సంబంధించిన పనిముట్లు తయారు చేసే వారికి ఎగ్జిబిషన్ ఆవరణలో సంబంధించి ఎగ్జిబిషన్ వ్యవహారాలు చూసే శ్రీ కొత్తపల్లి సరసయ్య అంటారు పేర్కొన్నారు. ఈ దృష్ట్యా వివిధ వస్తువులు అమ్మేవారికి కొనుగోలు చేసే వారికిరూపా కేంద్రంగా వుండగల ఎగ్జిబిషన్ ఏర్పాటుకు విజయవాడ అనువైనదని పలువురు,

ఎగ్జిబిషన్‌లో ఆకర్షణగా నిలిచేందుకు ఎగ్జిబిషన్‌లో వుంటుంది. నృత్యం, నాటకం సంగీతం, చిత్రప్రదర్శనం వంటి వివిధ విశిష్ట సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎగ్జిబిషన్‌లో భాగంగా వుంటాయి.

క్రితం సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో జరిగిన మొదటి ఎగ్జిబిషన్ అద్భుతమైన విజయం సాధించిన పుమాటు అదు లక్షలమంది ఎగ్జిబిషన్ సందర్శించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన దుకాణాలలో అమ్మకం బాగా జరిగినట్టుగా నిర్వాహకులు పేర్కొన్నారు

గత సంవత్సర అనుభవంతో, ఈ సంవత్సరం పెద్దఎత్తున, ప్రజలను ఆకర్షించే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడానికి అమ్మకందారులకు, కొనుగోలుదారులకు తక్కువని వేదికను సమకూర్చడానికి సొసైటీ సన్నాహాలు చేస్తున్నది.


వెజ్‌ప్రూ ఫాస్వెల్® -34% ఇ.సి.

మీ తెగుళ్ల సమస్యలన్నిటిని పరిష్కరించును.




వెజ్‌ప్రూ ఫాస్వెల్-34% ఇసి. అనుసంధాన. జపాన్, ఈజిప్టు, ఇండోనేషియాలో అత్యధికంగా వాడబడి అంతర్జాతీయంగా ఖ్యాతిపొందిన క్రిమినాశని.

వరి, జొన్న, మొక్క, ప్రత్తి పరియు మరిన పెరులను నాశనం చేయు వివిధ రకాలుగల క్రిమి కీటకములను/తెగుళ్లను

Regd Trademark of Velsicol Chemical Corpn Chicago, USA

అరికట్టును. మొక్క మీద కాయలను లేదా అత్యంత శక్తివంతమైన ప్రత్తి బాల్‌లను, పంటపొలాలలో మరియు పరి మొదటి రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. వెజ్‌ప్రూ ఫాస్వెల్-34% ఇసి. అనుసంధానగా వుంది, పనులను, కాయలను వృద్ధిచేసి, తమపరి అధిక దిగుబడి ఇస్తుంది

వెజ్‌ప్రూ

విపరములకు సంప్రదించండి లేఖ వ్రాయండి.
పెస్టిసైడ్స్ ఇండియా.
హెడ్ ఆఫీసు: పోస్ట్ బాక్స్ నం. 21, ఉదయపూర్, (రాజస్థాన్)

ప్రాంతీయ కేంద్రాలు: పెస్టిసైడ్స్ ఇండియా, సి/85, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నవశ్‌నగర్, హైదరాబాద్. పిన్: 39217
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మేసర్స్ అకి కృష్ణయ్య & కో (మూ వరం) కందులవారి స్ట్రీట్, విజయవాడ 520 001.
గ్రామములు: 'వెల్‌కం' ఫోనులు: 61432-73703

శాఖలు. ఆగ్రా, న్యూఢిల్లీ, అహమ్మదాబాద్, శ్రీగంగానగర్, పూనా, హైదరాబాద్ మరియు కొచిన్.

Adroit-302TEL


## ఆకాశవాణి

మంగళవారం, డిసెంబరు 23

### విజయవాడ

ఉ॥ 8.30 చిరుదల శ్రీరామమూర్తి: వయోలిన్ సా॥ 6 30 రెండు పైసలు. అర. రంగారావు కథానిక

### హైదరాబాద్ — ఎ

మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు సంబంధించిన కార్యక్రమాలు 12.05 ఈమని శంకరశాస్త్రి: వీణ. 1 00 చిత్రగీతం. సా॥ 6.30 కంటి జబ్బులు-జాగ్రత్తలు: వాట్ట శివారెడ్డితో ఎరిచయం. 7.15 కొళ్ళలో కొక్కిడియాసిస్ వ్యాధి: డాక్టరు ఎల్. మహేందర్‌తో ఎరిచయం. 7.45 ఈనాటి విషయం: టి రామారావు. 8.00 అన్యహట్టు—నాటిక. రచన: కాశీ జగన్నాథరావు.

### హైదరాబాద్ — బి

ఉ॥ 9 00 ఇందర

విజయవాడ ప్రాంతంలోని చక్కెర వ్యాధిగ్రస్తుల (డయాబిటిస్) కు

శుభవార్త! విజయవాడలో హకీమ్ శ్రీ ఎన్ ఎమ్. కాది

తక్కెర వ్యాధిగ్రస్తుల కోరికపై హైదరాబాద్ వ్యాస్తవ్యులు హకీమ్ శ్రీ ఎన్. ఎం. కాది 20-12-75 నుండి కొద్ది రోజులు మాత్రం పకాంచేస్తున్నారు. తక్కెర వ్యాధిగ్రస్తులు హకీమ్ శ్రీ ఎన్. ఎం. కాది వంశపారంపర్యావస్తున్న మహత్తర విధానములో నూతన శక్తిని జీవితమును పొందండి

అన్నం పంచదార నిషేధంలేదు' ఈ అవకాశమును జారవిడువకండి.

హకీమ్ శ్రీ ఎన్ ఎమ్. కాది
మోడరన్ కేర్, గవర్నర్‌పేట,
విజయవాడ-2 ఫోన్ : 74532

ఎం. ఎస్. పాషా, మేనేజరు
సంప్రదించు వేళలు :
ఉ. 9 నుండి మ 1 గం. సా. 4 గం.
సుంతి రాత్రి 7 గం. ల వరకు

H.O. HYDERABAD-5.0023

## వైద్య ప్రవీణుల రాక

(సంతానము లేనివారికి చక్కని నివారణము)
వీర్యకణములు లేనివారికి. నరములు బలహీనత మధ్యనపానసక్తత్వము. శీఘ్రస్కలనము. సుఖ వ్యాధులు (వి. డి. ఆర్. యల్.) మొలగు వేహ్. తర్క వ్యాధులు మూల పురుషులకును. ఋతుశూల. ఇకోరియా. అనేక రకముల గర్భాశయ లోపములచే సంతానము గలుగని స్త్రీలకును ఈ క్రింది కేంద్రములందు **డా॥ బి. అంకమ్మరావు** ఎ. ఆర్. ఎ. సి. చేరాల. చీరాల (పొగు), ప్రకాశం (జిల్లా), ఏ. పి. గారిచే ఉత్తమ వైద్యహో. చికిత్స యివ్వబడును.

| | |
|---|---|
| 25-12-75 | సత్తెనపల్లి-వెంకటేశ్వర భవన్ (టవర్‌క్లాక్ సెంటర్) |
| 26-12-75 | గుంటూరు-ఉడిపి శ్రీకృష్ణభవన్ (సేవన్-రోడ్డు) |
| 27, 28-12-75 | విజయవాడ-బ్రుందావన్. లాడ్జి, (పేసెంటు రోడ్డు) |
| 29, 30, 31-12-75 | రాజమండ్రి-అచ్చురా లాడ్జి(గోదావరి స్టేషన్‌దగ్గర) |



## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

H.O. 1177, బుధవార్‌పేట,

పూనా-2 వారు

నేడు 22-12-1975 తేదీ ఉ॥ గం॥ 9-30 లకు

వారి కాకినాడ బ్రాంచి

నెం. 20/13/10, మశీదు వీధిలో

(అయ్యప్ప మెడికల్ హాల్ పైన)

ప్రారంభించుచున్నారని తెలియపర్చుటకు సంతసించుచున్నారు.

అధ్యక్షులు : శ్రీ నక్కా సూర్యనారాయణమూర్తి
డైరెక్టరు, శ్రీ రామదాసీ మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ.

ప్రారంభకులు : శ్రీమతి జి. కమలాదేవి బి.ఎ. M.L.A.
(సభ్యురాలు. టి.టి.డి. బోర్డు ఆఫ్ ట్రస్టీస్)

ప్రధాన అతిథి : శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు,
(హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్ & లేబరు వెల్ఫేరు,
ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు)

ఎలరూ హాజరు కాగోరుతున్నాము



## వేలము ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ మత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు వారి ఆదీనములోనున్న, ఈ క్రింది సుదహరించిన రిజర్వాయరులందు 1385 వసలీసు నుండి 1387 వ వసలీవరకు చేపలు పట్టుకొను హక్కు బహిరంగముగా వేలము వేయబడును.

| రిజర్వాయరు పేరు | వేలమువేయు తేదీ మరియు ప్రదేశము | |
|---|---|---|
| 1. దెయ్యాలగుమ్మి రిజర్వాయరు దిరిసినావల్లి | 9-1-76 ఉదయము 11-30 గంటలకు | రంపచోడవరం ప్రాథమిక పశు వైద్యశాల |
| 2. గిన్నేపల్లి రిజర్వాయరు గిన్నేపల్లి | | |
| 3. పట్టిగెడ్డ రిజర్వాయరు రాజవొమ్మంగి | 10-1-76 ఉదయము 11 గంటలకు | మత్స్య శాఖ అసిస్టెంటు ఇన్ స్పెక్టరు వారి కార్యాలయము ఏలేశ్వరము. |
| 4. మంగలిగెడ్డ రిజర్వాయరు సింగంపల్లి | | |
| 5. లోంగుమ్మిగెడ్డ రిజర్వాయరు కొడలింగంపర్తి | | |

వేలములో పాల్గొనదలచినవారు, వివరములు కాకినాడ మత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరువారి కార్యాలయమునుండి గాని, ఏలేశ్వరము మత్స్య శాఖ అసిస్టెంటు ఇన్ స్పెక్టరు వారి కార్యాలయమునుండి గాని తెలుసుకొనవచ్చును

మత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు,
కాకినాడ.

1588/Advt/75/17.12.75.



## ఆంధ్రప్రదేశ్ - అటవీ శాఖ

కాకినాడ డివిజన్

## టెండరు నోటీసు

సీలువేయబడిన టెండర్లు 9-1-76 తేదీ మధ్యాహ్నము 3-00 గంటల వరకు ఈ దిగువ సుదహరించబడిన కలప నిర్మాణ పరికరములు వరవరా చేయుటకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచే తీసుకొనబడును.

| | వరవరాచేయవలసిన రమారమి మొత్తములు అడ్డతీగల పనికి | మారేడుమిల్లి పనికి |
|---|---|---|
| 1. 2వ తరగతి ఇటుకలు 215 × 100 × 75 మి. మీ | 62,700 | 1,94,000 |
| 2. బంగళా పెంకులు 2వ తరగతి | 5,000 | 17,400 |
| 3. బంగాళా పెంకుల క్రింద వేయు సీలింగు పెంకులు | 4,700 | 16,800 |

1. టెండరు రేట్లు వారి తయారుచేయు స్థలంలో ఇచ్చుటకును, పై సుదహరించిన పూరులలో పనిచేయు స్థలములో ఇచ్చుటకును వేర్వేరుగా వ్రాసివంపవలెను
2. ఎగుమతి, దిగుమతి ఖర్చులను కలిపి రేట్లు ఇవ్వవలెను.
3. రేట్లు 1,000 ఒక్కంటికి అని వ్రాసి వంపవలెను.
4. ఇవ్వబడిన కొలతలలో చేరిన మంచి పరుకునకే డబ్బు ఇవ్వబడును.
5. జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారికి టెండరు అంగీకరించుటకుగాని, తిరస్కరించుటకుగాని సర్వాధికారము గలదు.

ఎస్. ఎమ్. మదారుద్దీన్,
జిల్లా అటవీ శాఖాధికారి.

1590/Advt/75/17-12-75


## కాలేజి టీచర్లకు యు.జి.సి. స్కేళ్లు: ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 21— మొన్న ఇక్కడ జరిగిన యూనివర్శిటీ కాలేజి టీచర్ల సంఘ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో కాలేజిటీచర్లకు ప్రభుత్వ జీతాల స్కేళ్లు వర్తింపచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనపట్ల తీవ్రనిరాశ, నిస్పృహలను వ్యక్తంచేసినట్లు పేర్కొంటూ టీచర్ల సంఘం నిన్న ఒకప్రకటన చేసింది

కాలేజి టీచర్లకోసం కేంద్రప్రభుత్వం విడుదలించిన యూనివర్శిటి గ్రాంట్ల సంఘం వేతనాల స్కేళ్ల సిఫారసులను మాత్రంచేసింపనిఅయితే కేంద్రప్రభుత్వం 1975వ సవత్సరంనుంచి జాతీయ విధానం అరాయికై నిర్విరామంగా కృషిచేస్తున్నదని అవిదానాన్ని అప్పటినుంచి తు.చ. తప్పకుండా అనుసరిస్తున్నదని సహ వేశ సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను పెరుగుపర్చడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకొంటున్న చర్యలవల్ల వారు సంతృప్తిని ప్రకటించారు. అడ్‌హాక్ కమిటివిజ్ఞప్తులు.

ప్రభుత్వ ప్రకటన దిగ్భ్రమ ప్రకటిస్తూ 1975వ సవత్సరం నుంచి కాలేజి టీచర్లకు యు.జి.సి. స్కేళ్లను తు.చ. తప్పకుండా వర్తింపచేయాలన్న కోర్కెను పునరుద్ఘాటించినట్లుప్రకటనలో తెలిపారు.

## అచ్చంపేట తాలూకా గ్రామంలో ఏడాది పసిబిడ్డ మంటలకు ఆహుతి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21— గుడిసెకు నిప్పు అంటుకోగా మంటల వల్ల ఏడాది పసిపాప కాలి మృతి చెందిన సంఘటన గత శనివారం మధ్యాహ్నం మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలోని సిద్దాపూర్ గ్రామంలో జరిగింది.

తొమ్మిదేళ్ళ కూతురుకు పసిబిడ్డను అప్పగించి తలిదండ్రులు పొలం పనులకు వెళ్ళారు. వెళ్లిన కిష్టమ్మను గుడిసెలో వుంచి. అక్క బాలమ్మ పెరటికాకి పశువులను తోలుటకు పోయినపుడు, ఇంటిలో వేసుకున్న నెగడు గుడిసెకు అంటుకొని పసిపాప మంటల వల్ల గాయపడి మృతి చెందినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానం వల్ల తెలుస్తున్నది.

## ఆంధ్ర పదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

## టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొన్న రోడ్లు పనికై సీలుపేయబడిన టెండర్లను 8-1-1976 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, కాకినాడ డివిజను కాకినాడ వారు వారి కార్యాలయములో స్వీకరించెదరు. అదే రోజు 3-30 గంటలకు, వచ్చిన టెండర్లను ఆ సమయమున హాజరుగా ఉన్న టెండరుదార్ల సమక్షములో తెరవెదరు.

దేవరపల్లి — చుంజుమామిడి రోడ్డు 2 కి. మీ. మెటలింగు చేయుట.
సుమారు వ్యయం : రు. 63,000
కాంట్రాక్టు పద్ధతి : ఒకే పద్ధతి
ఇ. ఎం. డి. : 2½
అదనపు సెక్యూరిటీ : 3.
పని పూర్తిఅయ్యే కాలం : 3 నెలలు.
టెండరు డాక్యుమెంటు వెల్పు టాక్సులోసహా : రు. 25/-

టెండర్లను దరఖాస్తు స్వీకరించు ఆఖరు తేదీ : 7-1-76.
టెండరు పత్రాలు అమ్ము తేదీ : 6-1-76 మరియు 7-1-76.

గమనిక

1. టెండరు పత్రాలు ఫారీదును ఏ ప్రభుత్వ ట్రెజరీలో లేదా స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా. దాని బ్రాంచీలలో అకౌంట్ హెడ్ "882-ఫారెస్టు రెమిడెన్షియల్. రెస్పాండింగ్ క్రెడిట్ డిస్ట్రిక్ట్ ఫారెస్టు ఆఫీసరు, కాకినాడ డివిజన్, కాకినాడ" క్రింద జమచేసి ఆ చలానాను టెండరు నోటీసు షెడ్యూల్ దరఖాస్తులో జతపరచాలి.

2. టెండరు షెడ్యూలు డాక్యుమెంట్లను కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయము నుండి పైన పేర్కొన్న విధంగా ఆఫీసు పనిచేసే దినాల్లో పొందవచ్చును.

3. టెండర్లు డిపార్టుమెంటు వారిచే సమ్మతిచేయబడిన టెండరు ఫారములలో మాత్రమే వ్రాసి సీలువేసిన కవరులో పెట్టి కవరుపై "రోడు పనికి టెండరు" అని వ్రాయవలెను.

4. టెండరు కాగితములు చేరుటలో తపాలా ఆలస్యమున్నయెడల ప్రభుత్వము బాధ్యతవహించదు దానిపై ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

5. లాగింగ్ ప్రాజెక్టు కన్సర్వేటరు గారికి టెండర్లను అంగీకరించుటకును, నిరాకరించుటకును సర్వాధికారము గలదు.

ఎస్. ఎం. మదారుద్దీన్,
జిల్లా అటవీ శాఖాధికారి.

1589/Advt/75/17-12-75


Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor Nandury Ramamohana Rao.


## ప్రతి దిగుమతి నిర్ణయానికి రాష్ట్ర రైతాంగం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 21— సూడాన్ నుంచి 14 కోట్ల రూపాయలు విలువచేసే 50 వేల బేళ్ళ పొగాకు ప్రతిపాదన ప్రభుత్వం దిగుమతి చేసుకోవటంపట్ల పద్నాలుగు జిల్లాలలో ప్రతి రైతులలో ఆందోళన కలిగింది.

అఖిలభారత రైతు సంఘాల ఆచార్య ఎన్. జి. రంగా, ఆంధ్రప్రదేశ్ కౌలు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బాపయ్యచౌదరి తదితరులు ఈ పరిణామంపట్ల తమ తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు.

దేశంలో పొగాకుపండించే అవసరాలకుమించి ఉత్పత్తి అవుతుండగా, సూడాన్-ఇండియా మధ్యనున్న వర్తకులు ఇప్పటికే పూర్తిగా ఈ సంవత్సరం తీసికోవటం అనివార్యమైన భారతీయ ప్రజలకు ఉత్పత్తిచేసే పేద సాయిదారులకు ఇది కష్టనష్టాలు తప్పదని అచార్య రంగా అన్నారు

ప్రతి పంట దిగుబడి హెక్టార్లకు పచ్చేముందు ఈ ప్రకటన వచ్చినదని, ఇప్పుడిప్పుడే పెరుగుతున్న ప్రతిపరులు ఈ దిగుమతి కారణంగా ఎదిరిదారుతారని శ్రీ బాపయ్య చెప్పారు.

గత సంవత్సరం నిల్వవున్న 23 లక్షల బేళ్ళతో ప్రస్తుతం ఉత్పత్తి అయిన 70 లక్షల బేళ్ళు కలిపి 93 లక్షల బేళ్ళవుంటే వర్తకులలో 1975-76లో ఎగుమతికి నాలుగు లక్షల బేళ్ళు, ఇతర ప్రయోజనాలకు రెండు లక్షల బేళ్ళు, మిగులులో పట్టం ఉన్నదని 70 లక్షల గాయులు ఉపయోగిస్తే మొత్తం 75 లక్షల బేళ్ళు పోగా మరి 18 లక్షల బేళ్ళు మిగులుతాయని అంటున్నారు.

ఈ విపరీత పరిణామాలలో కనిపించిన గిడుగాలు ధరను ప్రకటించి, ప్రభుత్వం అనుబంధ సంస్థలద్వారా రైతుల వద్దనున్న ప్రతి నిల్వలను, సంతను విడుదల చేయుటకు వెంటనే ప్రభుత్వం ఏర్పాట్లు చేయవలెనని కొనుగోలు కేంద్రాలను అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయవలెనని శ్రీ అచార్యరంగా సూచించారు.

## టీచర్ల రిటైర్‌మెంట్ వయసు 55 కు తగ్గించుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 21— ఉపాధ్యాయుల రిటైర్‌మెంట్ వయస్సును 60 సంవత్సరాలనుంచి 55 సంవత్సరాలకు తగ్గించాలని రాష్ట్ర విద్యామంత్రికి నలుగురు కాంగ్రెసు మహిళలు సమర్పించారు.

ఆ వినతిపత్రంలో ఇలా వుంది :

ప్రభుత్వోద్యోగులలో సమానంగా ప్రయివేట్ విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సును సంబంధించిన నిబంధనలను మార్చి 55 సంవత్సరాలుగా నిర్ణయిస్తే ఉద్యోగాలలో ఖాళీలు పెరుగుతాయి. అంతేగాక వయస్సులో వున్న బోధనా గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

ఇదే విధంగా హైస్కూళ్లకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు

కాదా వరించేస్తే కొన్ని వేల ఖాళీలు ఏర్పడతాయి.

శ్రీయుతులు సోమశేఖర్. పి. వి. రామాచార్య, కె. వెంకటమోహన్, టి. ఐపన్న వినతిపత్రం సమర్పించారు

## "జననాలకు యేడాది సెలవు"

రేపే దాక్టరు సుమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 21— "ఒక యేడాది వరకు శిశు జననాలుండవని" (జననాలకు ఒక యేడాది సెలవు) ప్రతిన పూనవలసిందిగా రాష్ట్రంలోని రెండు దాక్టర్లకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విజ్ఞప్తి చేశారు.

లేడీ దాక్టర్ల సంఘం ఆంధ్రశాఖ కన్వీనర్లకు ఆరోగ్యశాఖ మంత్రి నేటి ఉదయం ప్రారంభోత్సవంచేసిన ఈ ఆలోచనం గురించి ప్రస్తావించారు. ప్రత్యేకహింసత్వం లేదని జనాభా పెరుగుదలను అదుపులో పెట్టే దాక్టరులు మహిళలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పరుగుల పెరుగుతున్న కార్యక్రమాలను సంగతిని ఆయన ప్రస్తావించి, అవి అమలుజరుగుతున్న తీరుపట్ల అసంతృప్తి ప్రకటించారు ప్రయోజనకరంగా ఈ కార్యక్రమాలను అమలు జరపడానికి ఉపయోగపడే ఉపాయాలు కనిపెట్టడం అవసరమని మంత్రి చెప్పారు

## హైదరాబాదుచే మొదటి ఇన్నింగ్స్‌లో 422 పరుగులు

### పటౌడీకి డబుల్ సెంచరీ కొద్దిలో తప్పిన స్థితి

మద్రాసు, డిసెంబర్ 21 — ఇండియన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ పటౌడీ సాధించిన 148 పరుగులతో తమిళనాడుపై జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో హైదరాబాద్ జట్టు నేటి మొదటి ఇన్నింగ్స్‌లో 422 పరుగులుచేసి మంచి స్థితిని నేడుకోలిగింది. నేడు ఆట రెండవ రోజున లంచ్ విరామ సమయం తర్వాత 422 పరుగులకు హైదరాబాదు జట్టు అంతా ఔటయ్యారు.

నిన్న సాయంత్రం ఆట ముగిసే సమయానికి అరు వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసిన హైదరాబాదు జట్టు లంచ్ సమయానికి తొమ్మిది వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. డబుల్ సెంచరీ సాధించడానికి ఇంకా రెండే పరుగుల అవసరమైన స్థితిలో పటౌడీ మొకుబరాబరన్ బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. ఆ తరువాత హనేన్ 27 పరుగులు. జ్యోతిప్రసాద్ 43 పరుగులతో (నాటౌట్) హైదరాబాదు స్కోరు గౌరవప్రదమైన స్థాయికి చేర్చడానికి దోహదం చేశారు.

తమిళనాడు తన రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి వికెట్ నష్టం లేకుండా 15 పరుగులు చేసింది.

పటౌడి

### 231 పరుగులకు పశ్చిమ మండలం ఆలౌట్

బొంబాయి, డిసెంబరు 21— ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రాఫీ మొదటి రౌండ్‌లో లంచ్ విరామం తర్వాత ఆర గంటకు పశ్చిమ మండలం జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసిన ఉత్తర మండలానికిఇందువల 127 పరుగుల ఆధిక్యత లభించింది

అటకు రేపే చివరిరోజు అయినందున మొదటి ఇన్నింగ్స్ అధిక్యతలోనే విజయం నిశ్చయం కావడం తప్పనిసరి స్థితి

### బిజయ్ ఓటమి

తన సోదరుడు విజయ్‌ను 6-4, 7-5, 6-4 స్కోరుతో ఓడించి సింగిల్స్ గెలుచుకున్నాడు. ఆ తర్వాత విజయ్‌లో కలిసి ఎస్. పి. మిశ్రా, ప్రేమ్‌జీతో లాల్ జంటను 6-7, 6-3, 7-5 స్కోరుతో ఓడించి డబుల్స్‌ను గెలుచుకున్నాడు.


# గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 లో భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

## మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!





వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్టమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వర్తి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్టమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.





**మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి :**
వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

**గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి :**
గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.




చేనుకు చేవ, రైతుకు రొక్కం— గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి :

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

AIYARS-CF.428 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.